# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ









తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంవత్సరం:2 సంచిక: 249 (కాంప్లిమెంటరీ కాపీ) 1 - 6 - 2024 పేజీలు : 12

Digital Edition


# నేడు ఎగ్జిట్ పోల్స్..

**సాయంత్రం 6.30 తర్వాత విడుదల**
**ఈవీఎంలలో ఓటరు తీర్పు నిక్షిప్తం**
**19 రోజులుగా అభ్యర్థుల్లో టెన్షన్**
**సమయం దొరకడంతో సర్వేలపై నమ్మకం**
**విహారయాత్రల నుంచి తిరిగొస్తున్న నేతలు**



హైదరాబాద్, మే 31

పార్లమెంట్ ఎన్నికల అభ్యర్థులకు, ఆయా రాజకీయ పార్టీలకు ఎన్నికల ప్రచారం సుదీర్ఘ కాలం సాగడం ఒకెత్తయితే.. ఫలితాల కోసం 19 రోజులుగా నిరీక్షిస్తుండడం మరో ఎత్తవుతున్నది. ఈవీఎంలలో తీర్పు నిక్షిప్తం కాగా, ప్రజలు ఎటువైపు మొగ్గారోనని అభ్యర్థుల్లో ఉత్కంఠ నెలకొన్నది. ఈ టెన్షన్ నుంచి కొందరికి శనివారం కాస్త ఉపశమనం దొరికే అవకాశముంది. నేడు సాయంత్రం 6.30 గంటల తర్వాత ఎగ్జిట్‌పోల్స్ విడుదల కానున్నాయి. చివరి విడత పోలింగ్ ముగిసే దాకా ఎగ్జిట్‌పోల్స్ ప్రకటించవద్దని కేంద్ర ఎన్నికల కమిషన్ నిబంధన విధించిన సంగతి తెలిసిందే. ఈ మేరకు రాష్ట్రంలో మే 13నే పోలింగ్ ముగిసినా, సర్వే సంస్థలు తమ ఎగ్జిట్ పోల్స్‌ను ప్రకటించడం లేదు. అటు రాజకీయపార్టీలు, ఇటు సర్వే సంస్థలు జూన్ 1వ తేదీ కోసం ఎదురుచూస్తున్నాయి. రాష్ట్రంలోని 17 లోక్‌సభ, ఒక అసెంబ్లీ స్థానానికి జరిగిన ఎన్నికల ఫలితాల అంచనాలు శనివారం విడుదల కానున్నాయి. ముఖ్యంగా ఏపీలోని 175 అసెంబ్లీ, 25 లోక్‌సభ స్థానాల ఎగ్జిట్ పోల్స్‌పైనే అందరి కండ్లు నిలిచి ఉన్నాయి.

**ఈ సారి మరింత పక్కాగా?**

సాధారణంగా పోలింగ్ జరిగిన రోజు సాయంత్రం ఎగ్జిట్ పోల్స్ విడుదల చేస్తుంటారు. దీంతో సర్వే సంస్థల అభిప్రాయ సేకరణ విస్తృతంగా జరగదనే అభిప్రాయం ఉన్నది. పోలింగ్‌కు ముందు, తర్వాత సేకరించిన అభిప్రాయాలను క్రోడీకరించి అంచనాలు వేస్తుంటారు. ఈ సారి అందుకు భిన్నంగా సర్వే సంస్థలకు రెండువారాలకు పైగా సమయం దొరికింది. పోలింగ్ తర్వాత విస్తృతంగా సర్వే చేసి జనాభిప్రాయాన్ని తెలుసుకునే అవకాశం దక్కింది. ఇందుకు తగ్గట్టే అనేక సంస్థలు సుదీర్ఘంగా సర్వే కొనసాగించాయి. కాబట్టి ఈసారి ఫలితాలు మరింత కచ్చితత్వంతో ఉంటాయన్న నమ్మకం కుదిరింది.

**విహారయాత్రలకు సెలవు**

పార్టీల అభ్యర్థులు, నేతలు, కార్యకర్తలు దాదాపు రెండు నెలలపాటు మండుటెండల్లో చెమటోడుస్తూ ఎన్నికల ప్రచారం చేశారు. పోలింగ్ తర్వాత ఫలితాల విడుదలకు సమయం ఉండటంతో అభ్యర్థులు, నేతలు విహారయాత్రలకు వెళ్లారు. కొందరు ఇంటికే పరిమితం కాగా, కొందరు బయటి ప్రపంచంతో సంబంధం లేకుండా ఫామ్‌హౌసుల్లో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఎగ్జిట్ పోల్స్ రానుండంతో ఒక్కొక్కరు ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు. విహారయాత్రలు ముగించుకొని తిరుగుపయనమయ్యారు. ఏపీ సీఎం జగన్మోహన్‌రెడ్డి ఏకంగా రెండు వారాలపాటు లండన్ పర్యటనకు వెళ్లారు. శనివారం ఉదయం ఏపీకి రానున్నారు. ఏపీ మాజీ సీఎం చంద్రబాబు నాయుడు సైతం పది రోజుల విదేశీయాత్ర ముగించుకొని ఇటీవలే తిరిగొచ్చారు. తెలంగాణ రాష్ట్ర నేతలదీ ఇదే పరిస్థితి. మొత్తంగా పోలింగ్ తర్వాత చల్లబడ్డ రాజకీయ వాతావరణం ఎగ్జిట్ పోల్స్‌తో మళ్లీ వేడెక్కనున్నది.



## రాజధానిపై 'ఉమ్మడి' వాదన..

**హైదరాబాద్‌పై మళ్లీ ఏపీ నేతల కన్ను**
**పదేండ్లయినా ఏపీకి రాజధాని కరువు**
**రేపటితో తీరనున్న 'ఉమ్మడి' గడువు**
**పాతరాగం అందుకుంటున్న నేతలు**
**హైదరాబాద్‌ను ఉమ్మడి రాజధానిగా కొనసాగించాలని పలువురి వ్యాఖ్యలు**
**మండిపడుతున్న తెలంగాణవాదులు**

హైదరాబాద్, మే 31

పదేండ్లపాటు హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా ఉండాలన్న గడువు జూన్ 2తో ముగుస్తుండటంతో ఏపీ నేతలు మళ్లీ ఉమ్మడి కుట్రలకు తెరలేపుతున్నారు. ఉమ్మడి రాజధాని పేరుతో తెలంగాణపై పెత్తనం చెలాయించేందుకు ప్రయత్నిస్తున్నారు. మరికొన్నేండ్లు హైదరాబాద్‌ను ఉమ్మడి రాజధానిగా కొనసాగించాలంటూ కుట్రల రాగం ఎత్తుకున్నారు. మొన్నటికి మొన్న వైసీపీ కీలక నేతలు వైవీ సుబ్బారెడ్డి, పెద్దారెడ్డి హైదరాబాద్‌ను మరికొంత కాలం ఉమ్మడి రాజధానిగా కొనసాగించాలని డిమాండ్ చేయగా, తాజాగా సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ కూడా అదే పాట అందుకున్నారు. రాష్ట్ర విభజన చట్టంలో హైదరాబాద్‌ను పదేండ్ల పాటు ఉమ్మడి రాజధానిగా పేర్కొన్నారు. ఈ గడువు ఆదివారంతో ముగుస్తున్నది. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌పై హక్కులు కోల్పోతున్నామనే ఆక్రోశంతో దీనిని అడ్డుకునేందుకు తమదైన రాజకీయాలకు తెరలేపుతున్నారు.




# ఈ ఎంపిఓ మాకొద్దుపై విచారణ

### విచారణ అధికారిగా జడ్పీ సీఈవో నరేందర్
### కార్యదర్శుల నుంచి స్టేట్మెంట్స్ సేకరించిన విచారణ అధికారి



ప్రజా గొంతుక న్యూస్/మంథని /మే 31
మంథని మండలంలోని 34 మంది కార్యదర్శులు, ఎంపీ ఓ మధ్య రాజుకున్న వివాదం విచారణ స్థాయి వరకు వెళ్ళింది. ఎంపీ ఓ కార్యదర్శుల మధ్య సక్యత కొరవడి ఉన్నతాధికారుల వద్ద ఫిర్యాదు చేసుకునే వరకు వెళ్ళింది. మంథని ఎంపీఓ తమను అవమాన పరుస్తూ, బెదిరిస్తూ, మానసిక శోభకు,వేధింపులకు గురి చేస్తున్నాడని గురువారం మండల కార్యదర్శి అందరూ కలిసి మూకుమ్మడిగా పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయానికి తరలి వెళ్లి ఎం పి ఓ ఆరిఫ్ హుస్సేన్ పై (స్థానిక సంస్థలు) అదనపు కలెక్టర్ అరుణ శ్రీ కి ఫిర్యాదు చేశారు. అదనపు కలెక్టర్ ముందు తమ గోడును వెల్లబోసుకున్నారు. ఏపీ ఓ గురించి మహిళా కార్యదర్శి మాట్లాడుతూ.. ఏపీవో రాత్రి పగలు తేడా లేకుండా తమకు ఫోన్లు చేసి తమ వ్యక్తిగత, కుటుంబ విషయాల గురించి అసభ్యకరంగా దంద్వార్థాలతో మాట్లాడుతూ మహిళా కార్యదర్శులు కన్నీళ్ల పర్యంతమయ్యారు. మంథని మండల కార్యదర్శి ఫిర్యాదుతో స్పందించిన అధికార యంత్రాంగం జెడ్పి సీఈవో నరేందర్ ను విచారణ అధికారిగా నియమించింది.

### ఎంపిఓ వ్యవహారంపై విచారణ జరిపిన జడ్పీ సీఈవో: నరేందర్

మంథని మండల కార్యదర్శి ఆరిఫ్ హుస్సేన్ పై చేసిన ఫిర్యాదు మేరకు శుక్రవారం జడ్పిసిఈఓ నరేందర్ మంథని మండల ప్రజా పరిషత్ కార్యాలయానికి చేరుకొని ఎంపీడీవో చాంబర్ లో విచారించారు. మొదలు కార్యదర్శులను ఒక్కొక్కరిని పిలిచి స్టేట్మెంట్ ను రికార్డు చేశారు. అనంతరం ఎంపీఓ స్టేట్ మెంట్ కూడా రికార్డ్ చేశారు.

### విచారణ నివేదికను పై అధికారులకు నివేదిస్తాము: సీఈవో

మంథని ఎంపీఓ పై జరిపిన విచారణ నివేదికను పూర్తిస్థాయిలో ఉన్నతాధికారులకు నివేదిస్తామని విలేకరులు అడిగిన ఒక ప్రశ్నకు సమాధానంగా జడ్పీ సీఈవో నరేందర్ తెలిపారు.

# బ్రాండ్ అంబాసిడర్లుగా రకుల్‌ను, సమంతను, మంచు లక్ష్మిని ప్రకటించినప్పుడు ఆ సోయి లేదా కేటీఆర్

### కాంగ్రెస్ పార్టీ బల్మూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావం అనంతరం తొలిసారి అధికారం చేపట్టింది కాంగ్రెస్. ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి తనదైన మార్క్ పాలనతో ముందుకు సాగుతున్నారు. రాష్ట్రాభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా సంచలన నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఈ క్రమంలో ఇటీవల టీఎస్ ను, టీజీగా మార్చుతూ రేవంత్ సర్కార్ ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. అదే విధంగా టీఎస్ ఆర్టీసీని, టీజీఎస్ఆర్టీసీగా పేరు మార్చిన విషయం తెలిసిందే. ఇక ఇప్పుడు తెలంగాణ అధికార చిహ్నం, రాష్ట్ర గీతంపై కీలక నిర్ణయం తీసుకుంది కాంగ్రెస్ ప్రభుత్వం. ముఖ్యంగా జయ జయహే తెలంగాణ గీతానికి ఎం.ఎం కీరవాణి సంగీతం అందించడంపై అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం నెలకొంది. తెలంగాణ అధికార గీతం 'జయ జయహే తెలంగాణ'కు స్వరకల్పన చేసేందుకు ప్రముఖ మ్యూజిక్ డైరెక్టర్ ఎం.ఎం కీరవాణికి బాధ్యతలు అప్పగించింది. ప్రభుత్వ నిర్ణయంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ వ్యవహారంపై ప్రతిపక్ష పార్టీ బీఆర్ఎస్ కాంగ్రెస్ పై తీవ్ర విమర్శలు గుప్పిస్తోంది. తెలంగాణ అధికారిక గీతానికి ఆంధ్రా మ్యూజిక్ డైరెక్టర్ సంగీతం అందించడమేంటని బీఆర్ఎస్ శ్రేణులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. ఈ క్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మీద కాంగ్రెస్ పార్టీ బల్మూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్ విరుచుకుపడ్డారు. జయ జయహే తెలంగాణ గీతంపై బీఆర్ఎస్ నాయకులు అనవసరపు రాద్ధాంతం చేస్తున్నారని మండిపడ్డారు. కేసీఆర్ పదేళ్లు రాష్ట్రాన్ని పాలించి కనీసం జయ జయహే తెలంగాణ గేయాన్ని రాష్ట్ర గీతంగా ప్రకటించలేదని విమర్శించారు. నేడు తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి.. జయ జయహే తెలంగాణ గేయాన్ని రాష్ట్ర గీతంగా ప్రకటిస్తామంటే కేసీఆర్, కేటీఆర్ అనవసరపు రాద్ధాంతం చేస్తున్నారన్నారని ఫైర్ అయన అయ్యారు. ఈ గీతాన్ని ఎం.ఎం కీరవాణి కంపోజ్ చేస్తే.. అతన్ని ఆంధ్ర మూలాలున్న వ్యక్తిగా కేసీఆర్, కేటీఆర్ విమర్శిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ బల్మూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మరి గతంలో బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఆంధ్ర కోడలైన సమంతను, తెలంగాణ చేనేత బ్రాండ్ అంబాసిడర్‌గా, ఆంధ్రా అమ్మాయి మంచు లక్ష్మిని, తెలంగాణ స్వచ్ఛభారత్ బ్రాండ్ అంబాసిడర్‌గా.. తెలంగాణకు ఏమాత్రం సంబంధంలేని నటి రకుల్ ప్రీత్ సింగ్‌ని బాలిక విద్యకు బ్రాండ్ అంబాసిడర్‌గా కేటీఆర్ నియమించినప్పుడు తెలంగాణ సోయి గుర్తుకు రాలేదా అంటూ కాంగ్రెస్ పార్టీ బల్మూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్ నిలదీశారు. యాదాద్రి ఆర్కిటెక్ట్‌గా ఆంధ్ర సాయిని నియమించినప్పుడు తెలంగాణ పౌరుషం ఎక్కడికి పోయిందంటూ ప్రశ్నించారు. అప్పుడు లేని తెలంగాణ సోయి ఇప్పుడు గుర్తుకొచ్చిందా అంటూ కాంగ్రెస్ పార్టీ బల్మూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్ ప్రశ్నించారు.

# నిజ నిర్ధారణ బృందానికి అడుగడుగున ఆటంకాలను కల్పించడాన్ని ఖండించండి

### సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఎం గిరి.



ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు
ఛత్తీస్ ఘడ్ లో ఆపరేషన్ కగార్ పేరుతో ప్రభుత్వం చేస్తున్న ఆదివాసుల హత్యలు తప్పుడు ఎన్కౌంటర్లు జరుగుతున్న ప్రాంతాలకు నిజనిర్ధారణకు వెళ్తున్న పౌర హక్కుల సంఘాలు జర్నలిస్టులు మేధావులు వివిధ ప్రజాసంఘాల బాధ్యులు మే 30న 52మందితో కూడిన నిజనిర్ధారణ బృందం ఛత్తీస్ ఘడ్ లోని దండకారణ్యానికి వెళ్లేందుకు బయలుదేరింది. తెలంగాణ నుండి కుంట మార్గంలో పోతూండగా మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో కుంట వద్ద సి ఆర్ పి యఫ్ నిజ నిర్ధారణ బృంద వాహనాన్ని అడ్డుకుంది. ఈ వాహనంతో పాటు అటుగా పోతున్న వందలాది వాహనాలను నిలిపివేసింది. పైన మావోయిస్టుల బంద్ జరుగుతోందనీ, అటుగా వెళ్ళే వాహనాల భద్రత దృష్ట్యా ఆపివేస్తున్నామనీ చెప్పి ప్రయాణికుల్లో గందరగోళాన్ని సృష్టించారు.ఎలాగైనా ఛత్తీస్ ఘడ్ లోకి పోవాలని మరో దారిని ఎంచుకోవడం జరిగింది. 30వ తేది రాత్రి 12 గంటల సమయంలో మళ్ళీ ఛత్తీస్ ఘడ్ బీజాపూర్ కు 40 కి.మీ దూరంలో తెరగూడ వద్ద సి ఆర్ పి యఫ్ ఆపివేసింది. పైన మావోయిస్టులతో ఎన్ కౌంటర్ జరుగుతోంది.కాబట్టి పోవడానికి లేదనీ మరో కట్టుకథ అల్లింది. నిరసనగా బృందం రోడ్డుపై బైఠాయించింది.ఛత్తీస్ ఘడ్ భారతదేశంలో భాగం కాదా? నిజనిర్ధారణ బృందం దండకారణ్య గ్రామాలు పోవటం,పోకపోవడం సరే కనీసం ఛత్తీస్ ఘడ్ రాష్ట్రం భారతదేశంలో లేదా, ప్రశ్నిస్తున్నాం.దేశంలో నివసించే ప్రతి మానవుడు స్వేచ్ఛగా తిరిగే హక్కు ఉందని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎందుకు భయపడుతున్నాయని వాస్తవాలు బయట ప్రపంచానికి తెలియకుండా చేసే కుట్రలో భాగమే ఇదంతా అని ఆయన ఆరోపించారు.

# రైతన్నలారా నకిలీ విత్తనాలు కొని మోసపోవద్దు

### ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



ప్రజా గొంతుక /తెలంగాణ బ్యూరో
నాణ్యత కలిగి ఉన్న విత్తనాలను మాత్రమే కొనుగోలు చేయాలని ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య తెలిపారు. విత్తనాలు కొన్నప్పుడు తప్పనిసరిగా రశీదు బిల్ తీసుకోవాలని, ఎవరైనా నకిలీ విత్తనాలు విక్రయిస్తున్నట్లు తెలిస్తే స్థానిక వ్యవసాయ అధికారి గాని, పోలీసులకు గాని సమాచారం అందిచాలని తెలిపారు. నకిలీ విత్తనాలు అమ్ముతున్న వారిపై చర్యలు తప్పవన్నారు.

# ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం



ప్రజా గొంతుక మేడ్చల్ -మల్కాజిగిరి
మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ టి.రఘునాథ్ స్వామి పొగాకు వ్యతిరేక దినోత్సవ జెండా ఊపి ప్రారంభించారు. పొగాకు వాడకం వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ ఉప్పల్ పీహెచ్‌సీ మీదుగా ఎక్స్ రోడ్స్ వైపు సాగింది. అనంతరం డాక్టర్ టి.రఘునాథ్ స్వామి నేతృత్వంలో వైద్యులు, పారామెడికల్ సిబ్బంది తమ జీవితాల్లో ఎలాంటి పొగాకు ఉత్పత్తులను వినియోగించబోమని ప్రతిజ్ఞ చేశారు. పొగాకు ఉత్పత్తులను ఉపయోగించకుండా తమ కుటుంబ సభ్యులు, స్నేహితులు, పరిచయస్తులను ప్రోత్సహిస్తామని పొగాకు ప్రభావాల నుండి పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని వారు ప్రతిజ్ఞ చేశారు. ఉప్పల్ పీహెచ్‌సీలో జరిగిన సభలో ఆయన ప్రసంగించారు. డాక్టర్ టి. రఘునాథ్ స్వామి మాట్లాడుతూ పొగాకు మహమ్మారి అతి పెద్దది, అయినప్పటికీ నివారించదగినది, ప్రజారోగ్యానికి ముప్పుగా పరిణమిస్తుంది, పొగాకు ఊపిరితిత్తుల క్యాన్సర్, గుండె జబ్బులు మరియు శ్వాసకోశ వ్యాధులకు మాత్రమే కాకుండా, పొగత్రాగని వ్యక్తులకు కూడా పొగత్రాగే ప్రమాదాన్ని కలిగిస్తుంది. ఆరోగ్య సంరక్షణ ప్రదాతలుగా మేము నిష్క్రమించడానికి ప్రయత్నిస్తున్న వారికి మద్దతు ఇవ్వాలి. ముఖ్యంగా యువతలో సమాచారంతో కూడిన ఎంపికలను శక్తివంతం చేయడంలో విద్య కీలకం మరియు పొగాకు వినియోగాన్ని నియంత్రించడంలో సిగరెట్లు మరియు ఇతర పొగాకు ఉత్పత్తుల చట్టం (కోప్టా) యొక్క ప్రాముఖ్యతను కూడా తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప జిల్లా వైద్యఅధికారి డా నారాయణ రావు ,ప్రోగ్రామ్ అధికారులు డా సరస్వతి,డా కౌశిక్, ఉప్పల్ వైద్య అధికారి సౌందర్యలత, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 100 చెంచు కుటుంబాలు ఉపాధి పొందేల మన్ననూరులో షాపింగ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేస్తాం

### చెంచులక్ష్మి మ్యూజియం పూర్తిస్థాయి హంగులతో పునరుద్ధరిస్తాం
### రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి డాక్టర్ ఎ.శరత్



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- అమ్రాబాద్ మండల పరిధిలోని మన్ననూరు గ్రామాన్ని రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి డాక్టర్ ఎ. శరత్, జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ తో కలిసి శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన చెంచులక్ష్మి మ్యూజియం పరిసరాలు, షాపింగ్ కాంప్లెక్స్ స్థలాన్ని పరిశీలించారు. మ్యూజియంలో ఉన్న మరమ్మతులను చేపట్టేందుకు ప్రణాళికలు తయారుచేసి పంపించాలని అధికారులను ఆదేశించారు. మ్యూజియం ఆవరణలో పర్యాటక షాపింగ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేసి 100 మంది చెంచులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని అన్నారు. అనంతరం సానిటరీ నాప్కిన్ కేంద్రం పరిశీలించి, యంత్రాలు ప్లాన్ చేయడం లేదని చెంచు మహిళలు తెలపడంతో భద్రాచలంలో నడిచే నాప్కిన్ కేంద్రం మాదిరిగానే ఈ యంత్రాలు పనిచేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం మన్ననూర్ ఐటీడీఏ కార్యాలయంలో అధికారులతో కలిసి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.చెంచులక్ష్మి మ్యూజియం అభివృద్ధితో పాటు పూర్తిస్థాయి హంగులతో పర్యాటకులకు మరింత ఆహ్లాదకరంగా పునరుద్ధరణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆయన ఆదేశించారు. స్థానిక యువతకు ఉపాధి లభించేలా చర్యలు ఉండాలని సూచించారు.ఐటిడిఏ కార్యాలయానికి పూర్తిస్థాయి అధికారులను నియమించేలా ముఖ్యమంత్రి దిష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక చెంచు గిరిజన ప్రజాప్రతినిధులు నాయకులు కలిసి గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి శరత్ కు పలు సమస్యలను వివరించారు.ఐ.టి.డి.ఏ కార్యాలయానికి ప్రత్యేక భవనం కేటాయించాలని అధికారు యంత్రంగాన్ని ఏర్పాటు చేయాలని వినతి పత్రాలు సమర్పించారు. ఆయన సానుకూలంగా స్పందిస్తూ భద్రాచలం ఐటిడిఏ మాదిరిగా అధునాతన సౌకర్యాలతో ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు.అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఉన్న స్థానిక చెంచు నిరుద్యోగులకు సుమారు 100 కుటుంబాలకు ఉపాధి అవకాశాలు కల్పించేలా ప్రణాళికలు సిద్ధం అవుతున్నాయని శ్రీశైలం జాతీయ రహదారి వెంట షాపింగ్ కాంప్లెక్స్ కోసం కలెక్టర్ కు, ఇన్చార్జి పిఓ ఇప్పటికే ప్రతిపాదనలు పంపారని, అందుకు సంబంధించి స్థల సేకరణ పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించామన్నారు. చెంచులక్ష్మి టూరిజం హోటల్లో ట్రైబల్ మ్యూజియాన్ని పూర్తి హంగులతో పునరుద్ధరణ చర్యలు చేపడుతున్నామని మ్యూజియంతో పాటు పర్యాటకులకు మరింత ఆహ్లాదకరంగా ఉండేలా సాయంత్రం వేళల్లో ఒక ప్రత్యేక షోగా ఉండబోతుందన్నారు.చెంచు గురుకుల పాఠశాలల సమన్వయకర్త ఆర్.సి.ఓ కార్యాలయం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో ఉండడం వల్ల ఇబ్బందులు తలెత్తుతున్నాయని, నాగర్ కర్నూల్ జిల్లాలోనే అత్యధికంగా గిరిజన పాఠశాలలు, వసతి గృహాలు, గురుకులాలు ఉండటం వలన టీటీజీ గురుకులాల ఆర్సిఓ కార్యాలయాన్ని మన్ననూర్ ఐటిడిఏ కార్యాలయానికి బదిలీ చేస్తున్నామన్నారు. అలాగే 11 పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన మంచినీరు అందించేందుకు ఆరో ప్లాంట్ లు కావాలని ప్రతిపాదనలు వచ్చాయని వాటిని కూడా మంజూరు చేస్తున్నామన్నారు. గతంలో చెంచు రైతులకు ప్రతి ఏడాది విత్తనాలు ఎరువులు పూర్తి సబ్సిడీతో ప్రభుత్వం సరఫరా చేసేందుకు దానిని కూడా పునరుద్ధరిస్తున్నామని, తక్షణమే కావలసిన విత్తనాలను కొనుగోలు చేయాలని అధికారులకు ఆదేశించామన్నారు. చెంచు మహిళా సమాఖ్య ద్వారా జ్ఞాపకం యూనిట్ కేంద్రాన్ని ఏర్పాటు చేసినప్పటికీ అది ఉపయోగకరంగా లేకపోవడంతో ప్రస్తుతం భద్రాచలం ఐటిడీఏలో కొనసాగుతున్న యూనిట్ను పరిశీలించి అదే తరహాలో తిరిగి పునరుద్ధరణ చేసేలా అధికారులు చర్యలు తీసుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ ఇన్చార్జి పిఓ రోహిత్ గోపిడి, డిటిడిఓ కమలాకర్ రెడ్డి ఐటిడిఏఓ జాఫర్,జిసిసి మేనేజర్ సంతోష్, ఇంజనీరింగ్ శాఖ డి ఈ వెంకటేశ్వర సింగ్,తాసిల్దార్ సరిత తదితరులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి బిఆర్ అంబేద్కర్ ఎక్సలెన్సీ పురస్కారాన్ని స్వీకరించిన ప్రధానోపాధ్యాయులు జటావత్ చంద్రుడు నాయక్




ప్రజా గొంతుక ప్రతినిధి// షేక్ షాకీర్ //నల్లగొండ జిల్లా// నాగార్జున సాగర్ నియోజక వర్గం//
-డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133 జయంతిని పురస్కరించుకొని కల్చరల్, సోషల్ ఆర్గనైజేషన్ (కళానిలయం) సమాజంలో వివిధ రంగాలలో సేవలందిస్తున్న సేవకులకు జాతీయస్థాయి బిఆర్ అంబేద్కర్ ఎక్సలెన్సీ అవార్డు 2024 ను ప్రకటించింది.ఈ అవార్డుకు మండలంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయులు జటావత్ చంద్రుడు నాయక్ ఎంపికయ్యారు.శుక్రవారం హైదరాబాద్ చిక్కడపల్లిలోని శ్రీ త్యాగరాయ గాన సభలో జరిగిన కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు తెలంగాణ కొంకటి లక్ష్మీనారాయణ, కేంద్ర సంగీత నాటక అకాడమీ సభ్యురాలు డాక్టర్ ఎస్పీ భారతి, హీరో డైరెక్టర్ శివ కంఠమనేని, జబర్దస్త్ కమెడియన్ నహతేజ్, కళా నిలయం సంస్థ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పుష్పలత సురేందర్ చేతుల మీదుగా అందుకున్నారు. పాఠశాల విద్యార్థులకు ఉచితంగా గురుకుల కోచింగ్ ఇచ్చుట,దాతల ద్వారా పాఠశాలలో మౌలిక సౌకర్యాలు కల్పించడం వంటి సేవలను గుర్తించి చంద్రుడు గారికి ఈ అవార్డు ప్రదానం చేశామని సంస్థ నిర్వాహకులు సురేందర్ పుష్పలత తెలిపారు.ఈ సందర్భంగా అవార్డు గ్రహీతకు పలువురు బంధుమిత్రులు కుటుంబ సభ్యులు,ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు.

# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో జర్నలిస్టులను గుర్తించాలి

### (ఏ డి జె ఎఫ్) జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తీగల శ్రీనివాస్ రావు



ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా ఏ డి జె రాష్ట్ర ఉపాధ్యాయులు తీగల శ్రీనివాసరావు మాట్లాడుతూ.ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో ప్రధాన పాత్ర పోషించిన జర్నలిస్టులను జూన్ 2న నిర్వహించే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో గుర్తించాలని శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలు ప్రత్యేక రాష్ట్రం కోసం చేసిన ఉద్యమాలను ప్రపంచ నలుమూలలకు తెలిసేలా ఎంతో కృషి చేసింది జర్నలిస్టులు మాత్రమేనని అన్నారు. ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, వ్యాపారస్తులు, కవులు, కళాకారులు,విద్యార్థులు, రచయితలు ఇలా సబ్బండ వర్గాల వారు చేసిన ఉద్యమాలను చూసి ఆనాటి కేంద్ర ప్రభుత్వం తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని ప్రకటించడం వెనుక జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమైందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అన్ని జర్నలిస్టు సంఘాల వారు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యమాలలో పాల్గొని రాష్ట్రం సిద్ధించడానికి ప్రధాన కారకులైన సంగతి ప్రస్తుత ప్రభుత్వాలు మర్చిపోవద్దని తీగల శ్రీనివాస్ రావు విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా జర్నలిస్టుల సమస్యల పరిష్కారం పై దృష్టి సారించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 10 ఏండ్లు అయినప్పటికి రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో పాల్గొన్న జర్నలిస్టుల బతుకులు మాత్రం ఏమీ మారలేదని ఆవేదన వ్యక్తంచేశారు. జర్నరిస్టుల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమ కార్యచరణ లో భాగంగా ఇందుకోసం జర్నలిస్టులు అందరూ కూడా సంఘాలకు అతీతంగా సమాయత్తం కావాలని (ఎ డి జె ఎఫ్ )జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తీగల శ్రీనివాస్ రావు విడుదల చేసిన ప్రకటనలో పిలుపునిచ్చారు.

# వ్యవసాయ శాఖ మార్కెట్ చైర్మన్ రేసులో ఎం.వెంకటయ్య



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- వ్యవసాయ శాఖ మార్కెట్ చైర్మన్ రేసులో ఎం.వెంకటయ్య బల్మూర్ మండలంలోని రామాజీపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ బల్మూర్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎం.వెంకటయ్య ఉన్నట్లు ఆయన తెలిపారు. శుక్రవారం ఆయన ప్రజా గొంతుక ప్రతినిధితో మాట్లాడుతూ 1995వ సంవత్సరంలో ఉమ్మడి రామాంజిపల్లి గ్రామపంచాయతీ పదో వార్డు నెంబర్ గా తర్వాత నల్లమల్ల ముద్దుబిడ్డ డాక్టరు వంశీకృష్ణ నమ్ముకుని తన వంతుగా పార్టీకి సేవలందించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టర్ వై.యస్ రాజశేఖర్ రెడ్డి మరణం అనంతరం అచ్చంపేట వ్యవసాయ శాఖ మార్కెట్ డైరెక్టర్ గా పనిచేసిన అనుభవం ఉందని ఆయన అన్నారు. అచ్చంపేట వ్యవసాయ శాఖ మార్కెట్ చైర్మన్ రేసులో తను కూడా నిలుస్తున్నట్లు ఆయన తెలిపారు. తనకు చివరి అవకాశం కలిగించాలని ఎమ్మెల్యే డాక్టరు వంశీకృష్ణను కోరినట్లు ఆయన అన్నారు. తను కూడా పార్టీని,ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ను మూడు రంగుల జెండా గత 30 సంవత్సరాల నుంచి మోస్తున్న కాబట్టి నాకు వ్యవసాయ శాఖ మార్కెట్ చైర్మన్ అవకాశం కల్పించాలని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణను కోరానని వ్యవసాయ శాఖ మార్కెట్ చైర్మన్ రేసులో ఎం.వెంకటయ్య అన్నారు.

# కొనసాగుతున్న ఫుడ్ సేఫ్టీ అధికారుల దాడులు.!

- నిల్వ ఉంచిన మాంసం పదార్థాలను..!
- కాలం చెల్లిన పాల ప్యాకెట్లను పారబోసిన అధికారులు.!
- పలు రెస్టారెంట్లపై కేసులు నమోదు.!



షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి
రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ బైపాస్ పై ఉన్న పలు రెస్టారెంట్ హోటల్ లలో ఫుడ్ సేఫ్టీ అధికారులు దాడులు నిర్వహించారు. అధికారులు దాడులు నిర్వహించిన క్రమంలో కుళ్ళి పోయిన నిల్వ ఉంచిన మాంసం మరియు కాలం చెల్లినా పాల పాకెట్లు మరియు ఎక్స్పైరీ డేట్ సరైన లేబులింగ్ లేని పాకెటన్లు గుర్తించారు..రంగారెడ్డి జిల్లా ఫుడ్ ఇన్స్పెకర్ ఉదయ్ కిరణ్ తెలిపిన వివరాల ప్రకారం ఆహార పాత్రలు మరియు కిచెన్ అపరిశుభ్రంగా ఉన్నాయని అలా శు భ్రంగా లేని పలు హోటళ్ల పైన కేసు నమోదు చేశాము అని తెలిపారు.

# మదర్ థెరిస్సా సేవ సదనము నందు అన్న వితరణ

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు



ఎరుపాలెం మండలం తెల్ల పాలెం వాస్తవ్యులు సాదు వినోద్ రెడ్డి వైష్ణవి కుమార్తె రిత్విక విధాత్రి మొదటి పుట్టినరోజు సందర్భంగా మదర్ థెరిస్సా సేవాసదనము మానసిక దివ్యాంగుల పునరావాస కేంద్రం నందు అన్న వితరణ చేసినారు.సాధు రిత్విక విధాత్రి నీకు పుట్టినరోజు శుభాకాంక్షలు, నీవు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని నీకు మంచి ఆరోగ్యం మంచి జ్ఞానము ఇవ్వాలని మానసిక దివ్యాంగ పిల్లల తరఫున దేవుని ప్రార్థిస్తున్నాము. సాదు వినోద్ రెడ్డి వైష్ణవి మీ పాప రిత్విక విధాత్రి మొదటి పుట్టినరోజును మానసిక దివ్యాంగ పిల్లలతో జరుపుకుని వారికి అన్నవితరణ చేసినందుకు మీకు హృదయపూర్వక ధన్యవాదములు కృతజ్ఞతలు.మదర్ థెరిస్సా సేవాసదనము మానసిక దివ్యాంగుల పునరావాస కేంద్రము, మధిర. 8328226423.

# ప్రభుత్వ శాఖాల్లో వికలాంగుల బ్యాక్ లాగ్ పోస్టులను భర్తీ చేయాలి

- వికలాంగుల చట్టాల అమలులో కేంద్ర ప్రభుత్వం విఫలం
- నామినేటెడ్ పదవుల్లో వికలాంగులకు రిజర్వేషన్స్ అమలు కోసం మరో ఉద్యమం
- జులై 14,15 తేదీల్లో రంగారెడ్డి 3 వ జిల్లా మహాసభలు
- ఎన్పి ఆర్డి రాష్ట్ర కార్యదర్శి యం అడివయ్య వెల్లడి
- జూలై 23,24 తేదీల్లో జిల్లా తృతీయ మహాసభలు
- జిల్లా అధ్యక్షులు ఆశన్నగారి భుజంగా రెడ్డి





ప్రజా గొంతుక/షాద్ నగర్ ప్రతినిధి:-

ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్ లాగ్ పోస్టులను భర్తీ చేయాలని,వికలాంగుల చట్టాలను అమలు చేయడంలో కేంద్ర ప్రభుత్వం విఫలం చెందిందని, నామినేటెడ్ పదవుల్లో వికలాంగులకు రిజర్వేషన్స్ సాధన కోసం మరో ఉద్యమం చేస్తామని ఎన్పి ఆర్డి రాష్ట్ర కార్యదర్శి యం అడివయ్య హెచ్చరించారు. షాద్ నగర్ పట్టణ కేంద్రంలో బ్లాక్ ఆఫీస్ ఆవరణలోఎన్పి ఆర్డి రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎన్పిఆర్డి రాష్ట్ర కార్యదర్శి అడివయ్య హాజరై భవిష్యత్ కార్యాచరణ పై కమిటీ సభ్యులకు దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్బంగా పలువురు మాట్లాడుతూ... 2016 వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం అమల్లోకి వచ్చి 8 ఏండ్లు గడుస్తున్న నేటికీ పూర్తి స్థాయిలో అమలుకు నోచుకోవడం లేదన్నారు. చట్టం గుర్తించిన 21 రకాల వైకల్యాలకు ఎందుకు ధ్రువీకరణ పత్రాలు జారీ చేయడం లేదని ప్రశ్నించారు. తీవ్ర వైకాల్యం కలిగిన వికలాంగులకు ప్రత్యేక అలవెన్స్ ఇవ్వాలని చట్టంలో ఉందని, దాన్ని అమలు చేయడం లేదన్నారు, మెంటల్ హెల్త్ కేర్ చట్టం 2017 ను వెంటనే అమలు చేసి ప్రతి జిల్లా కేంద్రంలో మానసిక వికలాంగుల కోసం ప్రత్యేక హెూమ్స్ నిర్మించాలని డిమాండ్ చేశారు. నేషనల్ ట్రస్ట్ ప్రకారం అంటీజం, సెరిబ్రల్ పాల్సి, వైకాల్యం కలిగిన వారికి ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలని అన్నారు.2016 ఆర్పిడి, నేషనల్ ట్రస్ట్ లకు చీఫ్ కమిషనర్స్ నియమించకుండా కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం 2011 నుండి వికలాంగుల పెన్షన్ కేవలం 300 రూపాయలు ఇస్తున్నారని, నిత్యావసర సరకుల ధరలు పెరుగుతున్న పెన్షన్ ఎందుకు పెంచడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల్లో ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్ లగ్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. వికలాంగులపై జరుగుతున్న వేధింపులు అరికట్టెందుకు ప్రత్యేక రక్షణ చట్టం చేయాలని డిమాండ్ చేశారు. నామినేటెడ్ పదవుల్లో వికలాంగులకు రిజర్వేషన్స్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. రిజర్వేషన్స్ సాధన కోసం ఉద్యమం చేస్తామని హెచ్చరించారు.

### జూలై 23,24 తేదీల్లో జిల్లా తృతీయ మహాసభలు

జులై 14,15 తేదీల్లో ఎన్పి ఆర్డి రంగారెడ్డి జిల్లా తృతీయ మహాసభలు షాద్ నగర్ పట్టణంలో నిర్వహించడం జరుగుతుందని జిల్లా అధ్యక్షులు ఆశన్నగారి భుజంగా రెడ్డి, జెర్కోని రాజు తెలిపారు. ఈ మహాసభలకు జిల్లాలోని అన్ని మండలాల నుండి 500 మంది ప్రతినిధులు హాజరు అవుతున్నారని తెలిపారు. మహాసభల్లో జిల్లాలో వికలాంగుల సమస్యలను చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామని అన్నారు.జిల్లాలో సదరం క్యాంప్ నిర్వహణలో అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు.స్వయం ఉపాధి కోసం నిరుద్యోగులకు రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెండింగ్లో ఉన్న సహాయక పరికరాలు వెంటనే పంపిణి చేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ పథకాల్లో వికలాంగులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు.

### ఎన్పి ఆర్డి షాద్ నగర్ డివిజన్ కమిటీ ఎన్నిక

అధ్యక్షులు:శేఖర్ గౌడ్
ఉపాధక్షలు:డి నర్సిములు, గౌసియా బేగం, శివలీల
కార్యదర్శి:అబ్బె సంతోష
సహాయ కార్యదర్శులు:శివరములు, కల్పనా, కుసుమ లతో పాటు 10మంది కమిటీ సభ్యులు ఎన్నిక అయ్యారు ఈ కార్యక్రమంలో కోశాదికారి దేవరంపల్లి రాజశేఖర్ గౌడ్ జిల్లా నాయకులు నాగార్జున శ్రీనివాస్ లక్ష్మీ బాయి మనిల్లా తదితరులు పాల్గొన్నారు.

## వివాహ మరియు పుట్టినరోజు వేడుకలలో పాల్గొన్నఏకేఫౌండేషన్ చైర్మన్ కట్టెబోయిన అనిల్ కుమార్

ప్రజా గొంతుక ప్రతినిధి// షేక్ షాకీర్ ///నల్లగొండ జిల్లా// నాగార్జున సాగర్ నియోజక వర్గం//



నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం అనుముల మండలం పేరూర్ గ్రామానికి చెందిన మైనార్టీ నాయకులు షేక్.అబ్దుల్ కుమార్తె వివాహ మహెూత్సవంలో, మరియు సాగర్ హిల్ కాలనీ చెందిన సాఫ్ట్వేర్ ఉద్యోగి కట్టెబోయిన కిరణ్ -దీపిక కుమారుడు చి"భరత్ విహాసష్ మొదటి పుట్టినరోజు వేడుకలలో పాల్గొన్న ఆశీర్వదించిన ఏకే ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్టెబోయిన అనిల్ కుమార్ ఈ కార్యక్రమంలో వారితో పాటు పెద్దవూర జడ్పీటీసి అబ్బిడి కృష్ణ రెడ్డి,మాజీ మార్కెట్ చైర్మన్ బైకాని లక్ష్మయ్య యాదవ్,తమల్లపల్లి,గౌరైలకాపారుల సంఘం అధ్యక్షులు మన్నెం శ్రీనివాస్ యాదవ్,గొర్ల వెంకన్న యాదవ్, సీనియర్ కబడ్డీ క్రీడాకారుడుఅంజయ్య, అంజనేయులు,శంకర్, షేమ్స్,షేక్ సోహెల్, షేక్ ముని, మన్నెం కోటి, మోకారాల అనిల్,శేఖర్ గౌడ్,చల్లమాల్ల నరేష్ గౌడ్,గ్రామ పెద్దలు యువత తదితరులు పాల్గొన్నారు.

## విత్తన డీలర్ల షాపులను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



శుక్రవారం రోజున చౌటుప్పల్ మండల కేంద్రంలో విత్తన డీలర్ల షాపులను యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంత్ జెండగే తనిఖీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమములో కలెక్టర్ విత్తన షాపులకు సంబందించిన లైసెన్స్ యొక్క గడువు కాలము,స్టాక్ బోర్డ్ వివరాలు మరియు విత్తనాలు పంపిణీ చేసిన కంపనీలయొక్క పత్రాలను మరియు ఇన్వాయిస్ బిల్లులను పరిశీలించారు.ప్రత్తి విత్తన ప్యాకెట్ల మీద ఉన్న లేబుళ్ళను పరిశీలించి వాటికి సంబంధించిన వివరాలను డీలర్లను అడిగి రైతులకు విత్తనము కొన్న తరువాత ఇచ్చే రసిదును పరిశీలించడం జరిగినది.కలెక్టర్ మాట్లాడుతూ రైతులు అధీకృత విత్తన డీలర్ల దగ్గర మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని,విత్తనాలు కొన్న తర్వాత తప్పని సరిగా రైతు సంతకంతో కూడిన రసీదును తీసుకోవాలని ఖాళీ విత్తన ప్యాకెట్లను కూడా సీజన్ అయ్యేంత వరకు భద్రపర చుకోవాలని తెలియజేశారు.జిల్లా వ్యాప్తంగా వ్యవసాయ శాఖ తరపున నాలుగు తనిఖీ బృందాలు ఏర్పాటు చేస్తామని తనిఖీ బృందాలకు ప్రత్తి విత్తన షాపులను పరిశీలించి రిపోర్టును అందజేయాలని ఆదేశాలు ఇవ్వడం జరిగిందని తెలియజేశారు.తరువాత జైకేసారం గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి కొనుగోళ్ల ప్రక్రియను వేగవంతం చేయాలని మూడు రోజులలో కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని మొత్తం తూకం వేసి రైస్ మిల్లులకు తరలించాలని ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని కె అనురాధ మాట్లాడుతూ జిల్లాలో సరిపడ ప్రత్తి విత్తనాలు,ఎరువులు అందుబాటులో ఉన్నాయి,కృత్రిమ కొరత సృష్టించే వారిపై పిడి యాక్ట్ లు పెడతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి,డివిజన్ వ్యవసాయ అధికారి బి దేవ్ సింగ్,మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు, ఏఈవో మరియు విత్తన డీలర్ దాచేపల్లి శ్రీనివాస్, ఎంఆర్ఐ రామిరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## పోగాకు వద్దు.ఆరోగ్యమే ముద్దు. వాకర్స్ సభ్యులు.సిగరేట్ బొమ్మ దగ్ధం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా





పోగాకు వద్దు ఆరోగ్యమే ముద్దంటు ప్రపంచ పోగాకు వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ సభ్యులు శుక్రవారం స్థానిక ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్ నందు వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. పెవిలియన్ గ్రౌండ్ నందు 8 అడుగుల బాహుబలి సిగరెట్ ను తయారుచేసి పోగాకు ద్వారా ఉత్పత్తియ్యే పదార్థాలను వ్యతిరేకస్తున్నామని తెలియజేస్తూ పెద్ద సంఖ్యలో వాకర్స్ సభ్యులు, క్రీడాకారులు, యూత్ కలసి సిగరెట్ బొమ్మపై సంతకాలు చేసి పొగాకును వ్యతిరేకిస్తున్నట్లు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు ఇకనుండి మేము మా కుటుంబ సభ్యులు. ప్రమాణం చేయడం కాకుండా పోగాకు మత్తు యువత పదార్థాలకు బానీసలుగా మారి ప్రాణాలు కోల్పోతున్నారని సగటున దేశంలో కరోనా లాంటి మాహామ్మారి వల్ల మరణించింది తక్కువే కానీ పోగాకు వల్ల అనేక రోగాలు ఎదుర్కొంటూ సుమారు 10 లక్షల మంది కుటుంబాలు రోడ్డున పడుతున్నారని ప్రభుత్వాలు వెంటనే పోగాకు ఉత్పత్తులు నిషేధించాలని పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమాని అధ్యక్షత వహించిన రాకం శ్యామ్ బాబు. సెక్రటరీ కొండమీది వెంకట్, సభ్యులు శౌంతి వెంకట్, కార్మిక నేత మందా వెంకటేశ్వర్లు తాల్లూరి వేణు, వెంకట్ బాబు, విజయకుమార్, వెంకటేశ్వర్లు, కృష్ణమూర్తి,,శ్రీనివాస్, లక్ష్మణ్ రావు,మల్లిఖార్జున్, అమీర్ అలీ లు పాల్గొన్నారు.

## కుషాయిగూడ పోలీస్ స్టేషన్లో ఏసీబి రైడ్స్..

### లంచం తీసుకుంటు ఏసీబీకి పట్టుబడ్డ ఇన్స్పెక్టర్, ఎస్ఐ

ప్రజా గొంతుక న్యూస్ మే 31, కుషాయిగూడ.




మేడ్చల్ జిల్లా, కాప్ర మున్సిపాలిటీ కుషాయిగూడ పోలీస్ స్టేషన్లో ఓ ల్యాండ్ కేసు క్లోస్ చేయడానికి 3 లక్షలు లంచం తీసుకోడానికి ఇద్దరు వ్యక్తులను పంపగా పక్కా సమాచారంతో రైడ్ చేసిన ఏసీబీ.. ఈ సందర్భంగా ఏసీపీ డిసిపి ఆనంద్ కుమార్ మాట్లాడుతూ.. ఓ ల్యాండ్ విషయంలో భరత్ రెడ్డిని మూడు లక్షలు డిమాండ్ చేసిన ఎస్సై షఫీ, మా సీఐకి కూడా ఇందులో వాటా కావాలని మూడు లక్షలు ఉపేందర్ మధ్యవర్తిగా పెట్టి భరత్ రెడ్డి ఆఫీసులో తీసుకుంటుండగా రెడ్ హండ్రెడ్ గా పట్టుకున్న ఎసిపి అధికారులు. వీరిపై పూర్తి విచారణ చేస్తున్నామని ఇందులో ఎవరున్నా వదిలిపెట్టిది లేదని ఈ సందర్భంగా డిసిపి ఆనంద్ కుమార్ తెలిపారు.

## మున్సిపాలిటీలో కలిపే ప్రయత్నాన్ని తీవ్రంగా ఖండిస్తున్న మండల పార్టీ నాయకులు

ప్రజా గొంతుక న్యూస్ మే 31 కీసర


కీసర మండలంలోని ఓఆర్ఆర్ లోపలున్న 5 గ్రామాలను మున్సిపాలిటీలో కలిపే ప్రయత్నంని తీవ్రంగా వ్యతిరేకిస్తూ ఆ ఆలోచనని ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని కీసర మండల పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నాం. గత డిసెంబర్ నెలలో ప్రజావాణిలో ఒక వ్యక్తి ఓఆర్ఆర్ లోని గ్రామాలని మున్సిపాలిటీ లో కలిపేందుకు చేసిన దరఖాస్తుపై రాష్ట్ర మున్సిపల్ విభాగం జిల్లా యంత్రాంగం ఆగమేఘాల మీద చర్యలు ప్రారంభించడంలో ప్రభుత్వం కుట్ర పూరిత చర్యగా భావిస్తున్నాము.. ఓఆర్ఆర్ లోపల గల చీర్యాల, గోధుమ కుంట, కరీంగూడ, తిమ్మాయిపల్లి, నర్సంపల్లి గ్రామాలు తక్కువ జనాభ, వందలాది ఎకరాల వ్యవసాయ భూములున్న గ్రామాలని మున్సిపాలిటీలో కలపడం వల్ల అధిక టాక్స్ లతో పేద మధ్య తరగతి ప్రజలపై తీవ్ర భారం పడుతుందన్నారు, 5 నెలలుగా స్పెషల్ ఆఫీసర్ పాలనలో కాలం వెళ్ళదీస్తున్న ప్రభుత్వం మున్సిపాలిటీల విలీనం పేరుతొ కొత్త నాటకానికి తెరదీస్తుంది. ప్రభుత్వం విలీనం ఆలోచన వెనక్కు తీసుకోకుంటే బీజేపీ తరపున ప్రజల తరపున ప్రజాక్షేత్రంలో పెద్ద ఎత్తున న్యాయపోరాటం చేస్తామని తెలియజేశారు. అసెంబ్లీ కో కన్వీనర్ బోడ శ్రీనివాస రావు, కీసర మండల అధ్యక్షుడు దేశం మల్లేష్ గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఐలయ్య యాదవ్, మండల ప్రధాన కార్యదర్శులు కోల బాలరాజ్ యాదవ్, వంగేటి బాపిరెడ్డి, ఓబీసీ జిల్లా కార్యదర్శి దొబ్బల శ్రీశైలం పాల్గొన్నారు.



## అన్నారం బ్యాక్ వాటర్ ముంపు ప్రాంతాల.బాధితులకు 200 కోట్లు మంజూరు

### చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి

#### ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి నీ కలిసిన వందమంది ముంపు ప్రాంతాల రైతులు



ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా శుక్రవారం చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి ఆధ్వర్యంలో. నియోజకవర్గంలోని రైతులతో కలిసి అన్నారం బ్యాక్ వాటర్ తో నష్టపోతున్న రైతులతో కలిసి.హైదరాబాదులో.ఇరిగేషన్ మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి నీ కలిసి చెన్నూర్ ముంపు పంట నష్టం రైతుల సమస్యలు చెన్నూరు మండలం బీరెల్లి,ముత్తరావుపల్లి,సుందరశాల, నర్సక్కపేట్,దుగ్నపల్లి,వెంకంపేట, గ్రామాల రైతులు అన్నారం బ్యారేజ్ వల్ల పంట పొలాలు మునిగిపోతున్న రైతులు సుమారు 100 మంది రైతులు కలిసి ఈ సమస్య పరిష్కరించాలని మంత్రివర్యులకు తెలియజేసినారు. దానికి.సానుకూలంగా స్పందించిన.ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఈ సమస్యను వెంటనే అధికారులతో మాట్లాడి ఆయకట్టు కట్టడానికి 200 కోట్లు విడుదల చేయమని అధికారులకి ఆదేశాలు జారీ చేసినారు రైతులకి ఇలాంటి నష్టం వాటిల్లకుండా చూస్తామని ప్రతి ఒక్క రైతు నష్టపోకుండా ఈ ప్రభుత్వం రైతులకి అండగా ఉంటుందని ఏ ఒక్క రైతు అధైర్యపడవద్దని పేర్కొన్నారు. మా సమస్య విని వెంటనే పరిష్కారానికి దారి చూపిన మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి కి ఎల్లప్పుడూ రైతుల పక్షాన.రుణపడి ఉంటామని సంతోషం వ్యక్త పరిచినారు



## మండలి పూజా కార్యక్రమంలో కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ.

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లి కౌసల్య కాలనీలో శ్రీ వేంకటేశ్వర రామాలయం యొక్క 41వ రోజు మండలి పూజా కార్యక్రమంలో కార్పొరేటర్లు ఆగం రాజు ముదిరాజ్ ఆగం పాండు ముదిరాజ్ తో కలిసి పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ. ఈ సందర్భంగా ఆలయంలో ప్రతేక పూజలు నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ రవీందర్ రెడ్డి, డివిజన్ యూత్ ప్రెసిడెంట్ భద్రి, డివిజన్ బీసీ ప్రెసిడెంట్ చందు, స్థానిక, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం




ప్రజాగొంతుక న్యూస్ // భీమాదేవరపల్లి

భీమదేవరపల్లి మండలంలోని వంగర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, వంగర పోలీసుల ఆధ్వర్యంలో పొగాకు వల్ల కలిగే నష్టాలపై ప్రజలకు అవగాహన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జీవితంలో ఎప్పుడు పొగాకు, ఇతర పొగాకు ఉత్పత్తులు వాడమని, పర్యావరణాన్ని పోగాకు ఉత్పత్తుల వినియోగము నుండి రక్షించుటకు ప్రయత్నిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. వైద్యాధికారులు మాట్లాడుతూ పొగాకు ఉత్పత్తుల వల్ల కలిగే నష్టాలను పిల్లలకు విద్యార్థి దశ నుండే తెలియజేయాలని అన్నారు. ధూమపానం మనిషి జీవితాన్ని హరించి వేస్తుందని పొగ తాగిన చాలా మంది ఆనారోగ్యం బారినపడి క్యాన్సర్ తదితర రోగాలతో మృత్యువాత పడుతున్నారన్నారు. గుట్కా మనిషిని పీల్చి పిప్పిచేస్తుందని, గుట్కా తినడం మానవాళికి జరిగే నష్టం ఎక్కువ అని వివరించారు. పొగాకులోని విష పదార్థాలు మనిషి తల వెంట్రుకల నుంచి కాలిగోళ్ళ వరకు అన్ని అవయవాలలో విపరీత ప్రభావం చూపించి మనిషిని చంపేస్తుందన్నారు. నేరుగా పీల్చే పొగ కంటే పొగాకు పీల్చిన వారి ఊపిరితిత్తులలోకి చొచ్చుకు పోయి ఎక్కవ హని కలిస్తాయని తెలిపారు. దగ్గు, శ్వాసకోశ సంబంధ ఇన్ఫెక్షన్లు, ఆస్తామా, ఊపిరితిత్తుల పనితీరు దెబ్బతింటుందని అన్నారు. తరుచు ఇన్ఫెక్షన్లు, అనేక రకాల క్యాన్సర్లకు పొగాకు ఉత్పత్తుల కారణమవుతాయని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డా. రూబినా, డా. రహమన్, ఎస్ఐ వెంకటేశ్వర్లు, పోలీసు సిబ్బంది, వైద్య సిబ్బంది కెఎల్ఎన్ స్వామి, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## జైల్,జీవితంగడిపినటువంటి తెలంగాణ ఉద్యమ కారులకు ఆహ్వానం


### టీజేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ కోదండరాం.



ప్రజా గొంతుక న్యూస్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గద్వాల జిల్లా.

జూన్02.2024నతెలంగాణ రాష్ట్రఅవతరణ దినోత్సవం సందర్భంగా హైదరాబాదులోని పరేడ్ గ్రౌండ్,లోనిర్వహించనున్న రాష్ట్ర అవతరణ సంబరాలకి తెలంగాణ ఉద్యమంలోజైలుజీవితాన్ని గడిపినటువంటి తెలంగాణఉద్యమకారు లు టీజేఏసీ చైర్మన్ కోదండరాం ను కలిశారు. అనంతరం వారి కి జూన్ 02 2024 పరేడ్ గ్రౌండ్స్ లోజరిగేతెలంగాణరాష్ట్ర అవతరణ ఉత్సవాలకు హాజరు కావాల్సిందిగా ఆహ్వానపత్రికనుఅందజేశారు. తెలంగాణరాష్ట్రసాధనలోజైలు జీవితాన్ని గడిపినటువంటి, గుమ్మగోవర్ధన్, చెన్నిపాటిదుబ్బన్న,నాగభూషణం,రంగరాజు వీరికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరఫునుండి పరేడ్,గ్రౌండ్, లో జరిగే సభలో సోనియాగాంధీ చేతుల మీదుగా సన్మాన కార్యక్రమాంజరగనుంది.

## జనం మైత్రి ఫౌండేషన్ ద్వారా వీల్ చైర్ పంపిణీ



ప్రజా గొంతుక ప్రతినిధి షేక్ షాకీర్ నల్లగొండ జిల్లా

జనం మైత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మాచనపల్లి గ్రామానికి చెందిన కొండేటి జానయ్యకుగత ఆరు సంవత్సరాల క్రితం యాక్సిడెంట్లో కాలు పోవటం జరిగింది ఇతడు చాలా బీదవాడు వారికి వీల్ చైర్ జనం మైత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ మునీర్ ఆధ్వర్యంలో అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గాదే నరసింహ కోట సైదులు కృష్ణ గంటె కంపురమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## వలిగొండలో వాహనాలు తనిఖీ

### ఎస్సై మహేందర్

వలిగొండ మే 31 ప్రజా గొంతుక ప్రతినిధి




వలిగొండ మండల కేంద్రంలో శుక్రవారం రాచకొండ సిపి ఆదేశాల మేరకు వలిగొండ ఎస్సై డి మహేందర్ వాహనాలు తనిఖీలు చేపట్టారు ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ వాహనదారులు నెంబర్ ప్లేట్ లేకుండా లైసెన్స్ లేకుండా హెల్మెట్ లేకుండా సరైన ఆధారాలు చూపించకుండా వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.

# పొగాకుపై ప్రజలకు అవగాహన

**కుల్కచర్ల ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం వైద్యాధికారి డాక్టర్ మాధురి,సిహెచ్వో చంద్ర ప్రకాష్**



**కుల్కచర్ల,ప్రజాగొంతుక (ఘంటసాల):** వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యాధికారి డాక్టర్ మాధురి,సిహెచ్వో చంద్ర ప్రకాష్ ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం గురించి ప్రజలకు వివరిస్తూ ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పొగాకు వల్ల కలిగే నష్టాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. జీవితంలో ఎప్పుడు పొగాకు,ఇతర పొగాకు ఉత్పత్తులు వాడమని, పర్యావరణాన్ని పోగాకు ఉత్పత్తుల వినియోగము నుండి రక్షించుటకు ప్రయత్నిస్తామని ప్రతిజ్ఞ చేయించారు.పొగాకు ఉత్పత్తుల వల్ల కలిగే నష్టాలను పిల్లలకు విద్యార్థి దశ నుండే తెలియజేయాలని అన్నారు. ధూమపానం మనిషి జీవితాన్ని హరించి వేస్తుందని పొగ తాగిన చాలా మంది అనారోగ్యం బారినపడి క్యాన్సర్ తదితర రోగాలతో మృత్యువాత పడుతున్నారన్నారు.గుట్కా మనిషిని పీల్చి పిప్పిచేస్తుందని, గుట్కా తినడం మానవాళికి జరిగే నష్టం ఎక్కవ అని వివరించారు. పొగాకులోని విష పదార్థాలు మనిషి తల వెంట్రుకల నుంచి కాలిగోళ్ళ వరకు అన్ని అవయవాలలో విపరీత ప్రభావం చూపించి మనిషిని చంపేస్తుందన్నారు.నేరుగా పీల్చే పొగ కంటే పొగాకు పీల్చిన వారి ఊపిరితిత్తులలోకి చొచ్చుకు పోయి ఎక్కవ హని కలిస్తాయని తెలిపారు. దగ్గు,శ్వాసకోశ సంబంధ ఇన్ఫెక్షన్లు, ఆస్తామా,ఊపిరితిత్తుల పనితీరు దెబ్బతింటుందని అన్నారు.తరుచు ఇన్ఫెక్షన్లు,అనేక రకాల క్యాన్సర్లకు పొగాకు ఉత్పత్తుల కారనం ఆవుతాయని అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో స్టాఫ్ నర్సు మౌనిక,నవీన్,యాదమ్మ పాల్గొన్నారు.

# మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డికి వినతి పత్రం అందజేత



**ప్రజాగొంతుక న్యూస్/మే 31/మంచిర్యాల జిల్లా :-** చెన్నూర్ శాసనసభ్యులు డా.జి.వివేక్ వెంకటస్వామి ఆధ్వర్యంలో బీరెల్లి,ముత్తరావుపల్లి, సుందరశాల,నర్సక్కపేట్, దుగ్నపల్లి,వెంకంపేట, గ్రామాల రైతులు అన్నారం బ్యారేజ్ వల్ల పంట పొలాలు మునిగిపోతున్న రైతులు ఈ రోజు హైదరాబాదులో ఇరిగేషన్ మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి ని సుమారు 100 మంది రైతులు కలిసి ఈ సమస్య పరిష్కరించాలని వినతి పత్రం అందజేయడం జరిగింది.మంత్రిగారు సానుకూలంగా స్పందించి ఈ సమస్యకు వెంటనే అధికారులకు తెలియజేసి ఆయకట్టు కట్టడానికి 200 కోట్లు విడుదల చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది.రైతులు సంతోషం వ్యక్తం చేసి మంత్రి ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి కి ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని తెలియజేశారు....

# లైబ్రేరియన్ భీమారావు సేవలు అభినందనీయం

**ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి.రాజశేఖర్.**



**ప్రజాగొంతుక న్యూస్/జమ్మికుంట టౌన్:**
స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల జమ్మికుంటలో శుక్రవారం రోజు నాడు భీమ్ రావు పదవి విరమణ సన్మాన కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రాజశేఖర్ మాట్లాడుతూ భీమారావు 37 సంవత్సరాలు ఉత్తమ గ్రంథ పాలకునిగా సేవలు అందించారని, అంతేకాకుండా ఎంతో మంది విద్యార్థులను మంచి పాఠకులుగా తీర్చిదిద్దిన ఘనత వారికి దక్కిందని కొనియాడారు. వైస్ ప్రిన్సిపల్ ఎడమ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ భీమారావు తన 50 సంవత్సరాల వయసులో సెట్ (స్టేట్ ఎలిజిబులిటీ టెస్ట్)ఓపెన్ కేటగిరిలో క్వాలిఫై ఎందురికో మార్గదర్శి అయినారని,ఆయన నిత్య విద్యార్థి అని అభినందించారు. స్టాఫ్ సెక్రటరీ డాక్టర్ ఎం. రామ్మోహన్రావు మాట్లాడుతూ భీమరావు లైబ్రేరియన్ విధులు నిర్వర్తించినా ఆ గ్రంథాలయాన్ని ఉత్తమ గ్రంథాలయంగా తీర్చిదిద్ది, విద్యార్థులకు అనునిత్యం పోటీ పరీక్షలకు ఎలా ప్రిపేర్ అవ్వాలో తగిన సూచనలు సలహాలు ఇస్తూ ఉండేవారని అన్నారు. తెలుగు అధ్యాపకులు ఈశ్వరయ్య మాట్లాడుతూ విద్యార్థుల్లో విజ్ఞాన జిజ్ఞాసను సదా పెంపొందించిన సేవా తత్పరుడు భీమా రావు అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు పి.డి సుజాత, డాక్టర్ బి.సువర్ణ, డాక్టర్ వి.స్వరూపరాణి, డాక్టర్ ఎంబడి రవి, డాక్టర్ రవి ప్రకాష్, పి. శ్రీనివాస్ రెడ్డి, ఎల్. రవీందర్, ఎన్. మమత, కె. సుధాకర్, ప్రశాంత్ ,సాయి ,అరుణ్ రాజ్ ,కిరణ్, శ్రీనివాస్, అలాగే భీమారావు కుటుంబ సభ్యులు ధర్మపత్ని పద్మ, కుమారుడు అనిరుద్, కోడలు ప్రీతి, నాన్ టీచింగ్ స్టాఫ్ తిరుపతి, రఘు, గౌరమ్మ, మహేందర్, అలాగే బంధువులు, శ్రేయోభిలాషులు మరియు విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రాష్ట్రంలో అన్ని రకాల సబ్సిడీ విత్తనాలకు కొరత లేదు



**ప్రజాగొంతుక న్యూస్/జమ్మికుంట టౌన్:**
వాన కాలంలో రైతులకు సరిపడా వివిధ రకాల సబ్సిడీ విత్తనాలు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో రైతులకు అన్ని రకాల నాణ్యమైన సబ్సిడీ విత్తనాలు అందించుటకు సిద్ధంగా ఉంచిందని, రాష్ట్రంలో రైతులకు ఎక్కడ కూడా ఇబ్బంది కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతిగా వ్యవరిస్తుందన్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు గానీ, బిజెపి పార్టీ నాయకులు గానీ అనవసరంగా రైతులను తప్పుదారి పట్టించే విధంగా సూచనలు చేస్తూ రైతులను భయభ్రాంతులకు గురిచేయడము ప్రతిపక్ష పార్టీలకు సరికాదు అన్నారు. అన్ని రకాల విత్తనాలను రైతులకు అందుబాటులో ఉండేటట్లు రాష్ట్ర ప్రభుత్వము విత్తనాలను సరాపరా చేస్తున్నదని పనిగట్టుకొని కాంగ్రెస్ పార్టీని బదనాం చేయడము బి, బిజెపి పార్టీ నాయకులకు తగదు అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ఓడితల ప్రణవ్ బాబు నాయకత్వంలో ఈ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ సారధ్యంలో కరీంనగర్ జిల్లా రైతులకు ఆమోదయోగ్యముగా వడ్లు, మక్కలు, పెసర్లు, బబ్బర్లు, కందులు, పత్తి విత్తనాలు అన్ని రకముల చిరు ధాన్యాలను ప్రోసెసింగ్ తో ఈ రైతులకు అందజేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వము కృత నిశ్చయంతో పనిచేస్తుందని సొల్లు బాబు తెలిపారు.

# పదవి అనే మానసిక రోగం కల్వకుంట్ల కుటుంబం డిఎన్ఏ

**యూత్ కాంగ్రెస్ నాయకులు ముహమ్మద్ నసీర్ .**

**ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల**



బిఆర్ఎస్ నాయకులు ఆత్మపరిశీలన లేని వ్యాఖ్యలను పక్కన పెట్టాలని కోరుట్ల ఎమ్మెల్యే బహిరంగ చర్చ గురించి ఎందుకు సిద్దంగా లేరో తెలిపి నీతి,నిజాయితీ ఉంటే సిద్ధం కావాలి అని యూత్ కాంగ్రెస్ నాయకులు ముహమ్మద్ నసీర్ అన్నారు. కోరుట్ల మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు మూడు పర్యాయాలు తెలంగాణ సెంటిమెంట్ తో గెలిచిన విషయం మరిచి,కోరుట్ల ఎమ్మెల్యే మరియు బిఆర్ఎస్ తొత్తులు ఆత్మ పరిశీలన లేకుండా భీరాలు పలకడం తప్ప కోరుట్ల నియోజకవర్గానికి బిఆర్ఎస్ చేసింది ఏమీ ఉన్నదని యూత్ కాంగ్రెస్ నాయకులు ముహమ్మద్ నసీర్ ఎద్దేవా చేశారు. తెలంగాణ ఏర్పడిన సమయంలో మిగులు బడ్జెట్ లో ఉన్న రాష్ట్రాన్ని దివాలా చేయించిన ఘనత బి ఆర్ ఎస్ అసమర్థత ప్రభుత్వం ఘనత అని, కోరుట్ల నియోజకవర్గంలో టిటిడి కళ్యాణమండపాలు,షాదిఖానాలను పునరుద్ధరణ చేయకపోవడం,నడుస్తున్న చక్కెర ఫ్యాక్టరీ మూసివేసిన ఘనత, కమీషన్ల కోసం తక్కువ ధరకు ఖాదీభూముల అమ్మకం,తక్కువ ధరకు ఖాదీ భూములను లీజుకు ఇవ్వడం,నాడు డబ్బు కోసం ఎమ్మెల్సీ ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్ వేసిన ఘనుడు,ప్రతీ పనిలో కాంట్రాక్టర్ల నుంచి కమీషన్లు వసూలు చేసిన కమిషన్ రాజా కోరుట్ల మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు అని, ఆయన కమీషన్ల పర్వానికి వారసత్వమే మన ప్రస్తుత కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ అని, కోరుట్ల మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ఎన్నో సందర్భాల్లో ప్రజలను ఉద్దేశించి రూపాయి తీసుకోకుండా ఓటు వేసినవ అనే మాటలను చూస్తుంటే,డా సంజయ్ రూపాయి ఇవ్వకుండా మొన్న ఎన్నికల్లో గెలిచినట్టు ప్రవర్తిస్తున్న తీరు హాస్యాస్పదం అని, రూపాయి ఇవ్వకుండా ఓటు అడిగి గెలిచినట్టు మదంతో మాట్లాడడం ఆలోచన రాహిత్యం అని, మరో పక్క కొందరు నాయకులకు డబ్బు ఎర చూపి,మాట వినకుంటే బ్లాక్ మెయిల్ చేస్తూ,బెదిరింపులకు గురిచేసి సొంత పార్టీలోని మరియు ఇతర పార్టీ నేతలను ఒత్తిడికిలోను చేసి లబ్ది పొందిన అంశం వాస్తవమే కథా, ఎన్నికల్లో గెలుపు,ఓటమి సహజం అని, మా నాయకుల సామర్థ్యం,సమర్థత, జీవనోపాధి గురించి తప్పుగా మళ్లీ ఎప్పుడైనా మాట్లాడితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని, కోరుట్ల అభివృద్ధి గురించి ఇతరత్ర అంశాల మీద కాంగ్రెస్ నాయకులు జువ్వాడి సోదరులు విసిరిన బహిరంగ చర్చ సవాలు తీసుకోవాల్సిన అవసరం ఉన్నదని, లేని పక్షంలో పదవి ఉన్నా లేకున్నా ప్రజల పక్షాన ఎప్పుడు నిలిచి ఉన్న జువ్వాడి సోదరుల మీద చేసిన పనికి మాలిన ఆరోపణలను వెనక్కి తీసుకుని వీటికి బదులుగా యావత్ కోరుట్ల ప్రజలకు క్షమాపణలు చెప్పాలని ముహమ్మద్ నసీర్ డిమాండ్ చేశారు..



# డిండి మండల కేంద్రంలో క్రీడాకారులకు క్రికెట్ కిట్ పంపిణీ

**ప్రజా గొంతుక ప్రతినిధి /డిండి:**
ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర కార్యదర్శి పున్న దినేష్ ఆద్వర్యంలో డిండి పట్టణ క్రీడాకారులకు క్రికెట్ కిట్ పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఎన్ ఎస్ యు ఐ ఎల్లవేళలా విద్యార్థులకు,యువతకు అందుబాటులో ఉంటుందని, యువత చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొని రాణించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రేఖ్య నాయక్,బాదామోని శ్రీనివాస్ గౌడ్,మండల ఎస్సీ సెల్ అద్యక్షులు అవుట మల్లేష్, ఖయ్యుమ్, మాజీ వార్డు సభ్యులు బాలయ్య, ఎన్ ఎస్ యు ఐ పట్టణ అధ్యక్షులు అజయ్,ఫసీన్,అంజి,శివ ప్రసాద్,సాయి,సన్నీ, ఉత్కాంతు, యువకులు,చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రియుడుతో కలిసి తాత ఇంట్లోనే యువతి.దొంగతనం

**నస్పూర్ లో సంచలనం కల్గించిన దొంగ తనం కేసు ని చేదించిన పోలీసులు**



ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా శుక్రవారం. నస్పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో సంచలం సృష్టించిన.దొంగతనం కేసు ని మంచిర్యాల డిసిపి ఏసిపి. పర్యవేక్షణలో సీఐ.అశోక్ సాంకేతిక పరిజ్ఞానము తో కేసుని చేదించారు. కేసు వివరాలలో భాగంగా హైదరాబాద్ లో చదువుకునే యువతి సమ్మర్ హాలిడేస్ లో భాగంగా నస్పూర్, నాగార్జున కాలనీలోని వాళ్ళ తాత వాళ్ళ ఇంటికి రావడం జరిగింది. యువతి కి గత సం// క్రితం ఆన్లైన్ ద్వారా పరిచయం ఐన హైదరాబాద్ కి చెందిన యువకుడితో స్నేహం ప్రేమగా మారి పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకోని తాత ఇంట్లో బంగారం, నగదు ని చూసి యువతి, యువకుడికి చెప్పగా ముందే పథకం ప్రకారం యువకుడి హైదరాబాద్ నుండి వచ్చాడు.తాత సింగరేణి ఉద్యోగానికి, అమ్మమ్మ సాయంత్రం వాకింగ్ కి వెళ్లగా . ఇంట్లో యువతి ఒక్కతే ఉండి యువకుడికి ఫోన్ చేసి చెప్పగా యువకుడు ఇంటి వెనకాల గోడ దూకి రాగా ఇద్దరు కలిసి ఇంట్లో బీరువా పగులగొట్టి 4.5 లక్షల నగదు, సుమారు 15 తులాల బంగారం, 30తులాల వెండి దొంగలించి యువకుడు దొంగిలించిన సొత్తు తో గోడ దూకి వెళ్లిపోగా, యువతి ఇంటికి తాళం వేసి బయటికి వెళ్లి అమ్మమ్మ వాకింగ్ నుండి వచ్చాక అమ్మమ్మ తో కలిసి ఇంట్లో కి వచ్చాక ఏమి తెలియనట్లుగా ఉండగా అమ్మమ్మ బెడ్ రూమ్ లోకి వెళ్లగా బీరువా పగులగొట్టి అందులో నగదు, బంగారు, వెండి ఆభరణాలు కనపడపోయేసరికి ఎవరో గుర్తు తెలియని దొంగలు దొంగిలించారని చుట్టుపక్కలవాళ్ళకి సమాచారం అందించి పోలీసులకి పిర్యాదు చేసారు. సి.ఐ అశోక్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు గా ఏర్పడి ఫింగర్ ప్రింట్, జాగిలాలు, సీసీ కెమెరాలు, మొబైల్ ఫోన్ డేటా కోణంలో దర్యాప్తు చేసి సాంకేతిక ఆదారాల్తో దొంగతనం చేసిన నిందితులని పట్టుకోవడం జరిగింది.వారి నుండి 4.25 లక్షల నగదు, 15 తులాల బంగారం, 30 తులాల వెండి, ఒక పల్సర్ ద్విచక్ర వాహనం, రెండు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని యువతి, యువకుడిని రిమాండ్ కి పంపండం పంపినారు.కేసు ని త్వరగా చేదించిన సి. ఐ అశోక్, ఏస్. ఐ లు రవికుమార్, జితేందర్, క్రైమ్ టీం ఇజాజ్, నరేందర్, సిసి ఏస్ టీం సతీష్, శ్రీనివాస్ లని సీపీ డీసీపీ అభినందించారు.

# గుట్కా, పాన్ మసాలాల నిషేధం పట్ల హర్షం



**ప్రజా గొంతుక ప్రతినిధి/ దుమ్ముగూడెం:** గుట్కా, పాన్ మసాల విక్రయాలపై తెలంగాణ రాష్ట్ర నూతన ప్రభుత్వం ఉక్కుపాదం మోపడం హర్షణీయమని కాంగ్రెస్ పార్టీ జిల్లా సోషల్ మీడియా మాజీ చైర్మన్ కనుబుద్ది దేవా శుక్రవారం ఒక ప్రకటనలో అభిప్రాయం వ్యక్తం చేశారు
ఈ మేరకు రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ కమీషనర్ డా. దాసరి హరిచందన ఉత్తర్వులు విడుదల చేయడం పట్ల సంతోషాన్ని వ్యక్త పరిచారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని వీటి తయారీ, నిల్వ, పంపిణీ, రవాణా, అమ్మకాలపై పూర్తి స్థాయిలో నిషేధం విధించడం పట్ల ప్రజల ఆరోగ్యంపై కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న శ్రద్ధ అర్థం అవుతుందని అన్నారు

# చంద్రబాబు నివాసంలో తెలంగాణ తెలుగుదేశం నాయకులు



**ప్రజా గొంతుక హైదరాబాద్**
తెలంగాణ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ భలోపేతం లో భాగంగా శుక్రవారం సాయంత్రం మెదక్ పార్లమెంటు టిడిపి అధ్యక్షులు, దుబ్బాక నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి ఇల్లెందు ల రమేష్ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ను హైదరాబాద్ లో ని తన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందించారు.

# దమ్మైగూడ మున్సిపాలిటీలో అక్రమ కట్టడాలు

**సాయి ప్రియ కాలనీలో అక్రమ నిర్మాణాలు, అధికారులు చూస్తూ చూడకుండా వివరిస్తున్న వైనం**



**ప్రజా గొంతుక న్యూస్ మే 31 దమ్మైగూడ**
మేడ్చల్ జిల్లా, దమ్మైగూడ మున్సిపాలిటీ సాయి ప్రియ కాలనీలో అక్రమ నిర్మాణాలు జరుగుతున్న స్థానిక మున్సిపల్ అధికారులు, టౌన్ ప్లానింగ్ అధికారి ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో రోజురోజుకీ అక్రమ కట్టడాలు, అనుమతి లేని నిర్మాణాలు మితిమీరిపోతున్నాయి, ఇప్పటికైనా స్థానిక మున్సిపల్ అధికారులు ఇటువంటి అక్రమ కట్టడాలపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# విద్యుత్ లోవోల్టేజ్ సమస్యను పరిష్కరించాలి

**జిల్లా రజక సంఘం ప్రధాన కార్యదర్శి మోత్కూర్ వెంకటేష్**



**కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల):** వికారాబాద్ జిల్లా కులకచర్ల మండల కేంద్రంలో అంగడి బజార్ ఏరియాలో చాలా కుటుంబాలకు ఒకే ట్రాన్స్ఫారం ఉండడం వల్ల చాలా రోజుల నుండి కరెంట్ వోల్టేజ్ సమస్య ఏర్పడుతుందని జిల్లా రజక సంఘం ప్రధాన కార్యదర్శి మోత్కూర్ వెంకటేష్ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కరెంట్ వోల్టేజ్ సమస్య ఉన్నందుకు ఏఇ వెంటనే స్పందించి మరొక ట్రాన్స్ఫారం ఏర్పాటు చేస్తే ఈ లోవోల్టేజ్ సమస్య తగ్గుతుందని పేర్కొన్నారు. ఈ విషయంపై ఉన్నత అధికారులకు ఎన్నోసార్లు చెప్పడం జరిగింది.కానీ లో వోల్టేజ్ సమస్య తీరడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా ఏఇ స్పందించి లోవోల్టేజ్ సమస్యలతో ప్రజలు ఇబ్బంది పడకుండా చూడాలని అన్నారు.అందులో భాగంగా ఇండ్లలో,టీవీలు,ఫ్యాన్లు, ఫ్రిడ్జు పాడైపోతున్నాయని అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరడం జరిగింది.

# ఈ విశ్వమును కనుగొన్న ఓర్కిడ్స్ ద ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు





**ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బాచుపల్లి ఆర్కిడ్స్ ద ఇంటర్నేషనల్ స్కూల్, ఒక ప్రీమియర్ కే 12 ఎడ్యుకేషనల్ చెయిన్, హైదరాబాద్లో "గో కాస్మో %-% యువర్ టికెట్ టు స్పేస్" లాంచ్ చేస్తున్నాము అని చెప్పడానికి చాలా ఆనందిస్తున్నామని ఈ మూడు-రోజుల కాస్మిక్ సెలబ్రేషన్, 31 మే మొదలయ్యి జూన్ 2 వరకూ సాగుతుందని ఇది ఆర్కిడ్స్ బాచుపల్లి కాంపస్, స్కూల్ యాజమాన్యం తెలియజేసారు. అన్ని వయసుల స్పేస్ ఎన్థూసియాస్టులను కాప్టివేట్ చేస్తామనీ ఇన్స్పైర్ చేస్తామనీ మేము వాగ్దానము చేస్తున్నామన్నారు. మేము ఇంటరాక్టివ్ యాక్టివిటీలు, ఎడ్యుకేషనల్ అనుభవాలు ఎంటర్టేన్ చేసే లర్నింగ్ అవకాశాలు కల్పిస్తాము. బెంగళూరు, ముంబై మరియు పూణేలో ఊహించని విజయము 15,000 విద్యార్థులు అటెండ్ అయ్యి ఆస్ట్రోనొమీ పట్ల వారి ప్రేమను చాటుకున్నారన్నారు. ఇది అంతా జరిగాక గో కాస్మో ఇప్పుడు హైదరాబాద్ వచ్చిందని అన్నారు మర్యా నొరోన్హా, విపి అకాడెమిక్స్, ఆర్కిడ్స్ ద ఇంటర్నేషనల్ స్కూల్. తబస్సుమ్ జైదీ, ప్రిన్సిపాల్-బాచుపల్లి కాంపస్, ఆర్కిడ్స్ ద ఇంటర్నేషనల్ స్కూల్. హర్షా గుప్తా, విపి అకాడెమిక్స్- స్టూడెంట్ వెల్ఫేర్, ఆర్కిడ్స్ ద ఇంటర్నేషనల్ స్కూల్. ఎన్. రవి నాయక్- జోనల్ హెడ్ హైదరబాద్, ఆర్కిడ్స్ ద ఇంటర్నేషనల్ స్కూల్ ప్రారంభించారు.ఆస్ట్రోనొమీ ఫెయిర్ గో కాస్మోలో పాల్గొనేవారు పలు రకాల యాక్టివిటీలలో ఎంగేజ్ అయ్యే అవకాశమును పొందుతారు. ఈ యాక్టివిటీలు క్రిటికల్ థింకింగ్, ప్రాబ్లమ్-సాల్వింగ్ అమరియు స్పేస్-సంబంధిత కాన్సెప్ట్ పట్ల లోతైన అండర్ స్టాండింగుని ప్రోమోట్ చేయడానికి డిజైన్ చేయబడ్డాయి. ఈ ఈవెంట్ ఏలియన్ ఎనకౌంటర్, ప్లానెటరీ పాండర్, గ్రావిటేషనల్ జిమ్, కామెట్ క్రాఫ్టింగ్, కాస్మిక్ కొల్లైడర్, వర్చ్యువల్ వొయాజర్, స్టెల్లార్ స్పెక్టకల్, స్టార్ సీకర్ మరియు స్పిన్నింగ్ స్పేస్షిప్ వర్క్ షాప్ వంటి యాక్టివిటీలను షో కేస్ చేస్తుంది. ఈ యాక్టివిటీలు చాలా పెద్ద ఇంటరెస్ట్ రేంజుని మరియు వయసు గ్రూపులకు కేటర్ చేస్తాయి. తద్వారా ప్రతి వారికీ ఇందులో పాల్గొనడానికి ఏదో ఒకటి ఉత్సాహము కలిగిస్తుందని ధృవీకరించుకుంటాయి.తబస్సుమ్ జైదీ, ప్రిన్సిపాల్-బాచుపల్లి కాంపస్, ఆర్కిడ్స్ ద ఇంటర్నేషనల్ స్కూల్ ఇలా అన్నారు, "మేము 5 మరియు 6-సంవత్సరాల పిల్లలకి ఆస్ట్రోనొమీ సెషన్లు అందించి, చిన్న వయసులోనే స్పేస్ సైన్స్ పట్ల పాషనుని వారిలో స్పార్క్ చేస్తాము. పిల్లలకు ఇమర్స్ అయ్యేంత ప్లానెటోరియమ్ అనుభవాలు హండ్స్-ఆన్ యాక్టివిటీలు మా స్పేస్ ల్యాబ్సులో లభిస్తాయి. వాళ్ళు ఆడుకుంటూనే నేర్చుకుంటారు. ఒకసారి వాళ్ళు అప్పర్ ఎలిమెంటరీ దశకి వచ్చాక, ఇది 5వ గ్రేడ్ దగ్గర మొదలవుతుంది, స్పేస్ కాంప్సుతో నిజ-జీవితపు ఎక్స్పోజర్ వారిలో మొదలవుతుంది. వారు ఆస్ట్రోనొమీని పూర్తిగా కొత్త పద్ధతిలో ఎక్స్ప్లోర్ చేస్తారు. మా వద్ద ఆస్ట్రోవర్స్ క్లబ్ ఆన్ డిస్కార్డ్ వుంది. ఇది రెగ్యులర్గా ఎంటర్టైనింగ్ వీడియోలు మరియు డిస్కషన్లు నిర్వహిస్తుంది. మేము పిల్లలకె కాదు %-% మేము హ్యాండ్స్-ఆన్ లర్నింగ్ అవకాశాలను సంవత్సరము-అంతటా కాంపిటీషన్లు ఒలింపియార్డుల అందిస్తాము.ఆస్ట్రోనొమీ ఫెయిర్, గో కాస్మో హైదరాబాద్లో ఆర్కిడ్స్ ద ఇంటర్నేషనల్ స్కూల్ బాచుపల్లి కాంపస్లో మే 31 నుంచి జూన్ 2 వరకూ సాయంత్రము 4 గంటలు నుంచి రాత్రి 10 గంటలు వరకూ జరుగుతుందని తెలియజేసారు.

# ఇంజనీర్ సిహెచ్.రాములు, కలెక్టరేట్ దఫేదర్ జి.మల్లేశం పదవి విరమణ కార్యక్రమంలో రిటైర్మెంట్ రోజే పెన్షన్ మంజూరు పత్రాలు అందించిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ప్రజా గొంతుక పెద్దపెల్లి :

శుక్రవారం రిటైర్మెంట్ పొందిన సమీకృత జిల్లా కలెక్టర్ దఫెదారుకు పెన్షన్ మంజూరు పత్రాలను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అందించారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశం మందిరంలో పదవి విరమణ పొందిన రోడ్లు, భవనాల శాఖ కార్యనిర్వహణ ఇంజనీర్ సిహెచ్.రాములు, కలెక్టరేట్ దఫేదర్ జి.మల్లేశం లకు నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు జే.అరుణశ్రీ, జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,,రోడ్లు, భవనాల శాఖ కార్యనిర్వహణ ఇంజనీర్ గా సిహెచ్ రాములు అందించిన సేవలు ప్రశంసనీయమని, అనేక ఒత్తిడులను తట్టుకొని ప్రశాంతంగా విధులు నిర్వహించి అనేక ప్రభుత్వ లక్ష్యాలను విజయవంతంగా పూర్తి చేసి ప్రభుత్వానికి అనేక శాశ్వత ఆస్తులను నిర్మించారని కలెక్టర్ తెలిపారు. రెవెన్యూ శాఖలో దఫెదారుగా మల్లేశం తన విధులను కట్టుదిట్టంగా నిర్వహించారని, కొత్తగా వచ్చే అధికారులకు క్షేత్రస్థాయిలో పరిస్థితులను క్లుప్తంగా వివరిస్తూఅధికారుల విధి నిర్వహణలో తన సహకారం అందించారని కలెక్టర్ తెలిపారు. మనం ఉద్యోగంలో చేరినప్పుడే మన పదవి విరమణ తేదీ నిర్ణయించ బడుతుందని, ఇన్ని సంవత్సరాల పాటు ప్రభుత్వానికి, ప్రజలకు అందించే సేవలను గుర్తించి సిబ్బందికి, వారి కుటుంబ సభ్యులను ఘనంగా సన్మానించుకునేందుకు ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్న సిబ్బందికి కలెక్టర్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ,, నేడు పదవి విరమణ పొందుతున్న సిబ్బంది సి.హెచ్.రాములు, మల్లేశంతో తనకు 25 సంవత్సరాల పరిచయం ఉందని, మల్లేశం మొదటి నుంచి చాలా నిజాయితీతో, దర్పంతో పని చేశారని, దఫేదర్ గా అతను పని చేసిన ప్రతి అధికారి వద్ద సిన్సియర్ గా పని చేశాడని, కార్యాలయంలో జరిగే అంశాలను బయటకి రానీయకుండా గోప్యత పాటించేవాడని అదనపు కలెక్టర్ తెలిపారు. రోడ్లు, భవనాల శాఖ కార్యనిర్వహణ ఇంజనీర్ గా సి.హెచ్. రాములు తన విధులను కట్టుదిట్టంగా నిర్వహించి విజయవంతంగా ఎటువంటి రిమార్కులు లేకుండా పదవి కాలం పూర్తి చేశారని అన్నారు.

నేటితో పదవీ కాలం పూర్తిచేసుకొని పదవి విరమణ పొందుతున్న సి.హెచ్.రాములు, మల్లేశం వారి కుటుంబ సభ్యులతో ప్రశాంతంగా జీవనం గడపాలని, భగవంతుడు వారికి మంచి ఆరోగ్యం, ప్రశాంతత కల్పించాలని కోరుకుంటున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు.

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ మాట్లాడుతూ,, రోడ్లు, భవనాల శాఖ కార్యనిర్వహణ ఇంజనీర్ సి.హెచ్. రాములు విధి నిర్వహణలో వచ్చే సమస్యలకు త్వరగా స్పందించి వాటిని పరిష్కరించేందుకు కృషి చేసేవారని అన్నారు. ఓపికగా పనిచేస్తూ ఆశించిన ఫలితాలు సాధించే వారని అన్నారు. రెవెన్యూ శాఖలో అనేక అధికారుల దగ్గర దఫేదర్ గా మల్లేశం విధులను పక్కాగా నిర్వహించారని అదనపు కలెక్టర్ తెలిపారు.

పదవి విరమణ పొందిన తర్వాత సిహెచ్ రాములు మల్లేశం వారి కుటుంబ సభ్యులతో ప్రశాంతంగా గడపాలని, మంచి ఆరోగ్యంతో ఉండాలని అదనపు కలెక్టర్ ఆకాంక్షించారు.

పదవి విరమణ పొందిన ఆర్%డ%బీ కార్యనిర్వహణ ఇంజనీర్ సిహెచ్. రాములు మాట్లాడుతూ,,రోడ్లు భవనాల శాఖ లో కలెక్టర్ గైడెన్స్ తో ప్రభుత్వ లక్ష్యాలను పూర్తి చేసేందుకు తన వంతు కృషి చేయడం జరిగిందని అన్నారు.

సమీకృత జిల్లా కలెక్టరేట్ నిర్మాణం శంకుస్థాపన దశ నుంచి దాన్ని పూర్తి చేసి ఇదే భవనంలో పదవి విరమణ పొందడం సంతోషంగా ఉందని తెలిపారు. విధి నిర్వహణలో తన విధులను సక్రమంగా నిర్వహించడంలో సహకరించిన ఉన్నతాధికారులకు, తోటి సిబ్బందికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

పదవి విరమణ పొందుతున్న దఫేదారు మల్లేశం మాట్లాడుతూ,, 1982 జనవరి 1న ప్రభుత్వంలో విధులకు చేరడం జరిగిందని, గత 42 సంవత్సరాల కాలంగా విధులు నిర్వహిస్తున్నానని అన్నారు. తహసీల్దార్ నుంచి కలెక్టర్ వరకు వివిధ స్థాయి అధికారుల వద్ద విధులు నిర్వహించడం జరిగిందని, నలుగురు సీఎంల వద్ద కూడా డిప్యూటేషన్ లో విధులు నిర్వహించడం జరిగిందని అన్నారు.

అనంతరం రెవెన్యూ శాఖలో పదవీ విరమణ పొందుతున్న దఫెదారుకు జిల్లా కలెక్టర్ పెన్షన్ మంజూరు పత్రాలు అందజేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి,జిల్లా రవాణా శాఖ అధికారి పి.రంగారావు, జిల్లా మత్స్యశాఖ అధికారి, డి.ఆర్.డి. ఓ. రవీందర్, సి.పి. ఓ. రవీందర్, పదవీ విరమణ పొందుతున్న సిబ్బంది కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.







## ప్రజా పాలనలో ప్రజల ఆరోగ్యం కాపాడమే లక్ష్యం

### గుట్కా, పాన్ మసాలాల నిషేధం పట్ల హర్షం

### కాంగ్రెస్ పార్టీ మండల యువ నాయకులు ఎద్దు హరీష్



ప్రజా గొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం: గుట్కా, పాన్ మసాల విక్రయాలపై తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఉక్కుపాదం మోపడం హర్షణీయమని కాంగ్రెస్ పార్టీ మండల యువ నాయకులు ఎద్దు హరీష్ శుక్రవారం ఒక ప్రకటనలో అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ మేరకు రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ కమీషనర్ డా. దాసరి హరిచందన ఉత్తర్వులు విడుదల చేయడం పట్ల సంతోషాన్ని వ్యక్త పరిచారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని వీటి తయారీ, నిల్వ, పంపిణీ, రవాణా, అమ్మకాలపై పూర్తి స్థాయిలో నిషేధం విధించడం పట్ల ప్రజల ఆరోగ్యంపై కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న శ్రద్ధ అర్థం అవుతుందని అన్నారు. జనగామ నియోజకవర్గం లో డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి నాయకత్వంలో బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల బాల్రెడ్డి ఆధ్వర్యంలో జూన్ 2న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరగనున్నాయని అన్నారు.

## ప్రపంచం పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా పొగాకు ఉత్పత్తుల వాడకాన్ని నివారించాలి

### - వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్




ప్రజా గొంతుక పెద్దపల్లి : మన ఆరోగ్యానికి తీవ్రంగా హానికరమైన పొగాకు వాడకాన్ని నివారించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ అన్నారుశుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ పొగాకు వ్యతిరేక దినోత్సవం నేపథ్యంలో జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు.పెద్దపల్లి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి రంగంపల్లి మీదుగా కమాన్ వరకు, కమాన్ నుంచి మళ్లీ పెద్దపల్లి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ,, ప్రస్తుత సంవత్సరం పొగాకు వ్యతిరేక దినోత్సవం థీమ్ అయిన పొగాకు సంస్థల జోక్యం నుండి పిల్లలను రక్షించడం దిశగా అవగాహన కల్పిస్తున్నామని అన్నారు ప్రపంచంలో మనం ఎదుర్కొంటున్న సమస్యల్లో ఒకటి ధూమపానం, పొగాకు వాడకమని అన్నారు. ఒత్తిడి, వ్యక్తిగత సమస్యలు మరెన్నో కారణంగా చాలా మంది ఈ అలవాటును ఎంచుకుంటారని, ఎవరైనా సిగరెట్ తాగినప్పుడు, వారు తమను తాము మాత్రమే కాకుండా చుట్టుపక్కల వారందరికీ హాని చేస్తారని అన్నారు .పొగాకు వాడకం మానవ శరీరంపై అనేక దుష్ప్రభావాలను చూపుతుందని తెలిపారుపొగాకు ఉత్పత్తుల నిషేద చట్టం పై అవగాహన కలిగి అందులోని నిబంధనలు ప్రతి ఒక్కరూ పాటించాలని, పొగాకు ఉత్పత్తుల నిషేద చట్టాల ప్రకారం బహిరంగ ప్రదేశాలలో పొగాకు సేవించడం నిషేధమని అతిక్రమించిన వారికి జరిమానాతో పాటు జైలు శిక్ష విధించే బడుతుందని అన్నారు విద్యాలయాల చుట్టూ 100 గజముల లోపు పొగాకు సేవనం, ఉత్పత్తులపై అమ్మకం నిషేదమని, అతిక్రమించిన వారిని జరిమానా,18 సంవత్సరాల లలోపు పిల్లలకు పొగాకు ఉత్పత్తుల అమ్మకం, వారిచే అమ్మించడం నిషేదం అని, ప్రతి పొగాకు ఉత్పత్తులపై నిర్ణీత ఆరోగ్య హెచ్చరికలు ఉండవలెననీ, పొగాకు ఉత్పత్తు లో గల నికోటిన్ దాని మోతాదు సూచించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి తెలిపారు పొగాకు ఉత్పత్తులు ధూమపానం ద్వారా గాని లేదా నోటి ద్వారా గాని ఏ విధంగా సేవించిన ప్రమాదకరం వీటి వలన క్యాన్సర్ వ్యాదికి గురి అయ్యే అవకాశం ఎక్కవని, అందుకే మన జిల్లా ప్రజలకు పొగాకు వాడకం వలన కలిగే నష్టాలను అర్థం చేసుకొని పొగాకు వాడటం అలవాటు ఉన్నవారు, పొగాకు మానేసి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కోరారు అనంతరం వైద్యారోగ్య సిబ్బందిచే పొగాకు ఉపయోగించం అని, పొగాకు వాడకాన్ని నిరోదించుటకు ప్రేరేపిస్తామని ప్రతిజ్ఞ చేయించారు ఈ కార్యక్రమములో ప్రోగ్రామ్ అదికారి (ఎన్.సి.డి)డా. ఆర్. రాజమౌళి, జిల్లా కన్వీనర్ (ఐ.ఆర్.సి.ఎస్) కావేటి రాజగోపాల్, స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు డా. శ్రవణ్, డా. మమత,డా.స్వప్న, యం.ఎల్.హెచ్.పి. లు, డా.అభినయ్, డా. కీర్తన, డా. స్వాతి, యస్. వెంకటేశ్వర్లు, డిప్యూటి డెమో టి. రాజేశం, తిరుపతి రెడ్డి, ఎన్.సి.డి. ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్ లు, శ్రీ యం. సాంబయ్య, యం.పి.హెచ్.ఇ.ఒ లు రాగినేడు, రాఘవాపూర్ యం.ఎల్.హెచ్.పి.లు, సూపర్ వైజర్ లు, ఎఎన్ఎమ్ లు ఆశలు పాల్గొన్నారు.



## నరసింహులపల్లి గ్రామంలో ఉచిత కంటి పరీక్ష

ప్రజా గొంతుక ప్రతినిధి: శాయంపేట మే 31

హనుమకొండ జిల్లా శాయంపేట మండలంనర్సింహాలపల్లి గ్రామములో లయన్స్ క్లబ్ వారిచే మారి ప్రజ్వల్ ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్యశిబిరన్ని గ్రామ కార్యదర్శి వలుస తిరుపతి ముఖ్య అతిధిగా పాల్గొని ప్రారంభోత్సవం చేసారు. ప్రజలందరు ఈ ఉచిత ఆరోగ్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు అదే విధంగా ప్రజ్వల్ FPCL అందిస్తున్న సేవలను అభినందించారు.ఈ కార్యక్రమములో 83 మంది కంటి పరీక్షలు చేయించుకున్నారు ఇందులో కంటి సమస్యతో బాధపడుతున్న వారిని 18 మంది ని గుర్తించటం జరిగింది వీరికి ఉచిత కంటి ఆపరేషన్ చేయడం జరుగుతుంది అని లయన్స్ క్లబ్ వారు డాక్టర్ వెంకన్న తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రజ్వల్ FPCL ప్రతినిధులు మరియు లయన్స్ క్లబ్ ప్రతినిధులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## ఎన్నికల కోసం ప్రతిపాదనలు రాష్ట్ర సహకార ఎన్నికల అథారిటీకి సమర్పించాలి....

### - జిల్లా సహకార అధికారి శ్రీ మాల




ప్రజా గొంతుక పెద్దపెల్లి :

సహకార సంఘాల ఎన్నికల కోసం ప్రతిపాదనలు రాష్ట్ర సహకార ఎన్నికల అథారిటీకి సమర్పించాలని జిల్లా సహకార అధికారి శ్రీ మాల శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో 7 మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలకు, 3 లేబర్ కాంట్రాక్టర్ సహకార సంఘాలకు ఎన్నికలను తెలంగాణ రాష్ట్ర సహకార ఎన్నికల అథారిటీ జూన్ 6 నుంచి 28 మధ్యలో నిర్వహిస్తుందని తెలిపారు. జిల్లాలో ఎన్నికల కాలపరిమితి ముగియబోయే ఇతర సహకార సంఘాలు, వారి యొక్క సంబంధిత ఫంక్షన్ రిజిస్ట్రార్లు, వారి యొక్క సంఘాల ఎన్నికల ప్రతిపాదనలు తెలంగాణ రాష్ట్ర సహకార ఎన్నికల అథారిటీ హైదరాబాద్ వారికి సమర్పించాలని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో కేసీఆర్‌ను ఎవరూ కాపాడలేరు

### తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ సూర్యాపేట జిల్లా మహిళా అధ్యక్షురాలు, కె.ఎల్.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కేతిరెడ్డి శకుంతలారెడ్డి



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను ఎవరూ కాపాడలేరని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ సూర్యాపేట జిల్లా మహిళా అధ్యక్షురాలు, కె.ఎల్.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కేతిరెడ్డి శకుంతలారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఆమె ఒక ప్రకటనలో వెల్లడించింది.కేసీఆర్‌ను రక్షించేందుకు బీజేపీ సీబీఐ విచారణను కోరుతుందన్నారు. ఇది అత్యంత దారుణమన్నారు. బీఆర్ఎస్‌ను బీజేపీ అనుబంధ సంస్థగా మార్చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టాలని చూస్తున్నారన్నారు. ఈడీ, ఐటీ, సీబీఐ కేసులు పెట్టి వేధించాలని బీజేపీ ప్రయత్నాలు చేస్తోన్నదని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇలాంటి వాటికి భయపడే పరిస్థితి లేదన్నారు. లోక్‌సభ ఎన్నికల తర్వాత బీజేపీ చేరికలపై ఫోకస్ పెట్టాలని భావిస్తున్నదని, కానీ కేంద్రంలోనూ కాంగ్రెస్ ప్రభుత్వం రాబోతున్నదని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ సూర్యాపేట జిల్లా మహిళా అధ్యక్షురాలు, కె.ఎల్.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కేతిరెడ్డి శకుంతలారెడ్డి తన అభిప్రాయాన్ని వ్యక్త పరిచారు. కాళేశ్వరంపై జ్యూడిషీయల్ ఎంక్వైరీ కొనసాగుతున్నదని, పూర్తిస్థాయి రిపోర్టు వచ్చిన వెంటనే చర్యలు తప్పవన్నారు. ఇక ఎమ్మెల్యేల కొనుగోల కేసులో బీఎల్ సంతోష్‌ను ఇరికించారని బీజేపీ పదే పదే చెప్తుందని, కానీ ఇప్పటివరకు ఎందుకు నిరూపించలేకపోయారని ప్రశ్నించారు. బీజేపీ, బీఆర్ఎస్ కలసి ఆడుతున్న డ్రామాలు ఇప్పటికైనా బంద్ చేయాలని కోరారు.

## తెలంగాణ గీతం చరిత్రలో నిలిచిపోతుంది

### యూత్ కాంగ్రెస్ రాష్ట్ర లీగల్ సెల్ అధ్యక్షులు వి.ఛత్రు నాయక్



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- అందెశ్రీని తప్పుబడుతున్న బీఆర్ఎస్ నాయకులంతా తెలంగాణ ఉద్యమంలో ఎక్కడ ఉన్నారు? అంటూ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర లీగల్ సెల్ అధ్యక్షులు వి.ఛత్రు నాయక్ ప్రశ్నించారు. తెలంగాణ గేయాన్ని, పదేండ్లుగా తటస్థం చేస్తే, కాంగ్రెస్ వచ్చాక సీఎం రేవంత్ రెడ్డి అందెశ్రీతో ప్రత్యేకంగా మాట్లాడి రాష్ట్ర గీతాన్ని ప్రిపేర్‌కు సన్నద్ధం చేశారన్నారు. ప్రజలు, ఉద్యమ కారుల అభిప్రాయాలను అందించే ప్రయత్నం చేస్తుంటే, బీఆర్ఎస్ కోడిగుడ్డు మీద ఈకలు పీకే ప్రయత్నం చేస్తుందన్నారు. తెలంగాణ గీతాన్ని చరిత్రలో నిలిచిపోయేలా ప్లాన్ చేశామన్నారు. దీనిలో భాగంగానే గొప్ప మ్యూజిక్ డైరెక్టర్‌ను ఎంపిక చేశామన్నారు. ఇక ఇద్దరు మాట్లాడుకున్న ప్రైవేట్ డిస్కషన్ రికార్డ్ విడుదల చేసి, అందెశ్రీని అవమానపరచడం దారుణమన్నారు. దేశపతి శ్రీనివాస్ లాంటి వాళ్లు మాట్లాడుతుంటే తెలంగాణ సమాజం సిగ్గు పడుతుందన్నారు. బీఆర్ఎస్ కాకతీయ తోరణం కోసం సంబుర పడుతుందని, సమ్మక్క, సారలమ్మలను చంపిన చరిత్ర కాకతీయ రాజులకు ఉన్నదని ఆరోపించారు. అందుకే చిహ్నంలో నుంచి తొలగించామన్నారు. దాని ప్లేస్‌లో అమరవీరుల స్థూపాన్ని ఏర్పాటు చేశామన్నారు. తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పనిచేసిన అమరవీరులను గుర్తించుకోవాల్సిన అవసరం ఉన్నదన్నారు. బీఆర్ఎస్ ఎన్ని కుట్రలకు తెరలేపినా, ప్రజాప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టలేరని నొక్కి చెప్పారు.

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుదాం

### బచ్చన్నపేట పట్టణ అధ్యక్షుడు కోడూరి మహాత్మాచారి



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / బచ్చన్నపేట

తెలంగాణ దశాబ్ధి వేడుకలను అంగరంగ వైభంగా నిర్వహించేందుకు తెలంగాణ సర్కార్ సిద్ధం చేస్తుందని బచ్చన్నపేట పట్టణ అధ్యక్షుడు కోడూరి మహాత్మాచారి, అన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూన్ 2న హైదరాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్‌లో వేడుకల నిర్వహణకు ఏర్పాట్లు చేస్తోంది.ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన తల్లి కాంగ్రెస్ పార్టీ అగ్రనేత సోనియా గాంధీని ఆహ్వానించాలని నిర్ణయించింది. ఆమెతో పాటు ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడిన ఉద్యమకారులను, రాష్ట్ర సాధన కోసం ప్రాణాలు ఆర్పించిన అమరుల కుటుంబాలను సైతం ఈ వేడుకల్లో సన్మానించాలని ప్రభుత్వం భావిస్తోంది. జూన్ 2న జరిగే రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సహా అన్ని రాజకీయా పార్టీలను ఆహ్వానిస్తామని స్పష్టం చేశారు. కానీ ఏ రోజు వేడుకలకు సోనియమ్మను పిలవలేదు. ఇక, సోనియా గాంధీ లేకుంటే అసలు తెలంగాణ వచ్చేది కాదని ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన తల్లిగా సోనియా గాంధీ మిగిలిపోతారని అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును కొందరికే పరిమితం చేయడం సరికాదని అభిప్రాయపడ్డారు. కేసీఆర్ రాజకీయ ప్రయోజనాల కోసమే పార్టీ పెట్టారని ఆరోపించారు. అందుకోసమే తెలంగాణ వచ్చాక టీఆర్ఎస్‌ను బీఆర్ఎస్‌గా మార్చి రాజకీయ వ్యాపారంగా మార్చారని , అన్నారు. తెలంగాణ రాష్ట్ర మంతట సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు వేడుకలు జూన్ రెండో తారీఖున జరగనున్నాయని ఇది సంతోషకరమైన విషయం అని తెలియజేశారు.

## ప్రశాంతంగా ముగిసిన ఇంటర్ సప్లమెంటరీ ప్రధాన పరీక్షలు...

### - ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన



ప్రజా గొంతుక పెద్దపల్లి : జిల్లాలో ఇంటర్ సప్లమెంటరీ ప్రధాన పరీక్షలు ప్రశాంతంగా ముగిసాయని ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలు మే 24 తేదీన ప్రారంభమై మే 31 తో ప్రధాన పరీక్షలు ముగిసాయని, జిల్లా వ్యాప్తంగా 16 పరీక్ష కేంద్రాల్లో ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు జరిగాయని తెలిపారు. శుక్రవారం ఉదయం జరిగిన మొదటి సంవత్సరం రసాయన శాస్త్రం, వాణిజ్య శాస్త్రం పరీక్షలు 1660 మంది, సాయంత్రం జరిగిన సెకండ్ ఇయర్ పరీక్షకు 735 మంది విద్యార్థులు హాజరయ్యారని తెలిపారుపరీక్షలు సజావుగా నిర్వహించేందుకు సహకరించిన జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు, పోలీస్, వైద్య, ఆరోగ్య, పాఠశాల విద్య శాఖ అధికారులు, సిబ్బందికి, పాత్రికేయ మిత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ఇంటర్మీడియేట్ జిల్లా అధికారి కల్పన ఆ ప్రకటనలో తెలిపారు.



## విరబూసిన క్యాక్టస్ జాతికి చెందిన మొక్క

ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట మే 31

శాయంపేట మండలం లోనిపెద్దకోడేపాక గ్రామానికి చెందిన ఉపాధ్యాయులు ఇంటి ఆవరణలో పెంచుతున్న తోటలో ఒక అరుదైన పుష్పం విరబూసింది.దీనిని సాధారణంగా మండ కారు అని పిలుస్తారు.ఇది కాటింగా బయోమ్ లో సహజంగా సంభవించే స్థానిక బ్రెజిలియన్ కాక్టేసి ,మూత్ర ఇన్ఫెక్షన్, మూత్రపిండాల వాపు, రుమాటిజం చికిత్సలో ఉపయోగించే ఆహార ఔషధ ఉత్పత్తుల మూలంగా వర్ణించబడినది. సియర్స్ జమా కారు అని పిలువబడే మొక్క 17 సంవత్సరాల నుండి ఆ ఉపాధ్యాయుల దగ్గర ఉన్నట్లు తెలిపారు. శుక్రవారం రెండు పువ్వులు పూసినట్లు తెలిపారు. ఇది క్యాక్టస్ జాతికి చెందిన మొక్క అని ఉపాధ్యాయులు తెలిపారు

## రామలింగేశ్వరుడి దేవాలయానికి కొడాల వెంకట్ రెడ్డి చేయూత



ప్రజా గొంతుక / మర్రిగూడ ప్రతినిధి నక్క సిరియాళ

మర్రిగూడ: మండలంలోని వట్టిపల్లి గ్రామంలో కొన్ని వందల సంవత్సరాల క్రితం వెలసిన శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి దేవాలయ నిర్మాణానికి, కె.వి.ఆర్. హెల్పింగ్ హాండ్స్ చైర్మన్ కొడాల వెంకట్ రెడ్డి శుక్రవారం ఆలయాన్ని సందర్శించి, నూతన దేవాలయ నిర్మాణానికి తనవంతు సహాయంగా ఫౌండేషన్ తరుపున 52225/- రూపాయలను ఆలయ కమిటీ చైర్మన్ శిరసవాడ బిక్షమయ్య కు అందజేశారు.ఈ సందర్భంగా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. ఇప్పటికే ఎన్నో సేవా కార్యక్రమాలు చేసిన కొడాల వెంకటరెడ్డి కి ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండ్రెడ్డి గిరి, కుక్కల నరేష్, మామిడి గణేష్, విజయ్, పందుల శివ యువకులు తదితరులు ఉన్నారు.

## సకాలంలో వాహన పన్నును చెల్లించాలి...

### – జిల్లా రవాణా అధికారి పి. రంగారావు

ప్రజా గొంతుక పెద్దపెల్లి :

జిల్లాలోని వాహనదారులందరూ సకాలంలో వాహన పన్ను చెల్లించాలని జిల్లా రవాణా అధికారి పి. రంగారావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు జిల్లాలోని వాణిజ్య, వాణిజ్యేతర వాహనదారులు వాహనపన్నును సకాలంలో రవాణా శాఖకు చెల్లించాలని, వాహన పన్నులు సకాలంలో చెల్లించని యెడల వాహన తనిఖీలలో భాగంగా పట్టుకుంటే చెల్లించాల్సిన వాహన పన్నుపై అపరాధ రుసుము మొదటి నెల 50 శాతం, రెండవ నెల 100 శాతం, మూడవ నెల 200 శాతం అదనంగా వసూలు చేయబడుతుందని జిల్లా రవాణా అధికారి పి.రంగారావు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## కే వి ల్,40 వ,వర్థంతిని జయప్రదం చేయండి

### సిపిఐ ఎంఎల్ ప్రజాపందా మాస్ లైన్.. మండల కార్యదర్శి చిర్రా బిక్షం..




ప్రజా గొంతుక ప్రతినిధి/ ఖమ్మం

విద్యార్థి దశలోనే విప్లవం సిద్ధాంతాలకు ఆకర్షితుడై సమ సమాజం కోసం పనిచేసినటువంటి కామ్రేడ్, కేవిల్ 40వ, వర్ధంతి నేలకొండపల్లిలో జూన్ 4న,సిపిఐ(ఎంల్)మాస్ లైన్ అధ్యర్యంలో నిర్యహించడం జరుగుతుంది. కావున ఈ వర్ధంతి సభకు సిపిఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు సీ వై పుల్లయ్య,పార్టీ డివిజన్ కార్యదర్శి బందెల వెంకయ్య, తదితరులు పాల్గొంటారు కావున కే వి ల్ స్నేహితులు, పార్టీ కార్యకర్తలు, కార్మికులు, పిడిఎస్యు, పి ఓ డబ్ల్యు,, రైతు సంఘాల నాయుకులు అత్యధికంగా పాల్గొని ఈ వర్ధంతి సభను జయప్రదం చేయవలసిందిగా పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో ఐఎఫ్టియు పాలేరు ఏరియా కార్యదర్శి పగిడి కత్తుల రామదాస్, మాస్ లైన్ సీనియర్ నాయుకులు పగిడికత్తుల వెంకటేశ్వర్లు, పగిడికత్తుల నాగేశ్వరావు, సైదులు తదితరులు పాల్గొన్నారు...

## నేడు మరమ్మత్తుల కారణంగా విద్యుత్ బంద్

ప్రజా గొంతుక ప్రతినిధి: శాయంపేట మే 31

హనుమకొండ జిల్లాశాయంపేట మండలంలోని కొత్తగట్టు సింగారం, తహరాపూర్ గ్రామాల్లో మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 7 గంటల నుండి 11 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ రాజ్ కుమార్ తెలిపారు. వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

# రైతులకు అవసరమైన మేర విత్తనాలు జిల్లాలో అందుబాటులో ఉన్నాయి

### - జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి.
### - నకిలీ విత్తనాలను అరికట్టేందుకు జిల్లాలో టాస్క్ ఫోర్స్ బృందం ఏర్పాటు.



ప్రజాగొంతుక న్యూస్ /ములుగు జిల్లా/ ప్రతినిధి: కె అనిల్ కుమార్.

ములుగు మే 31: రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు జిల్లాలో అందు బాటులో ఉన్నాయని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ములుగు జిల్లా కేంద్రం లోని లక్ష్మీ ఎరువులు పురుగు మందులు విత్తనాల దుకాణాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. దుకాణం లోని విత్తనా లను స్వయంగా కలెక్టర్ పర్శిలించి, విత్తనాలకు సంబంధించిన కంపని వివరాలను , ఎమ్మార్పీ ధరలను , కంపెనీ నుంచి విత్తనాలను దిగుమతి చేసుకున్న రసీదులను పరిశీలించారు. జిల్లా కలెక్టర్ నేరుగా రైతులకు ఫోన్ ద్వారా సంభాషించి విత్తనాలు ఎమ్మార్పీ ధరలకే విక్ర యించారా లేదా, అధిక ధరలకు విక్రయించారా అనే విషయాన్ని అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వానాకాలం 2024 పంటకు జిల్లాలో అవస రమైన మేర విత్తనాలు అందు బాటులో స్టాక్ పెట్టుకున్నమని, రైతులకు సమస్య లేకుండా చర్యలు తీసుకున్నామని అన్నారు. అదేవిధంగా మన జిల్లాలో విత్తనాల నిల్వలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ వ్యవసాయ శాఖ ఉన్నత అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఎక్కడా కొరత రాకుండా అప్రమత్తంగా ఉన్నామని కలెక్టర్ తెలిపారు.

జిల్లాలో ఎక్కడ నకిలీ విత్త నాలు విక్రయం కాకుండా గట్టిగా నిఘా ఏర్పాటు చేశామని, నకిలీ విత్తనాలను అరికట్టేందుకు వ్యవసాయ అధికారులు పోలీస్ అధికారు లతో కలిపి, టాస్క్ ఫోర్స్ బృందాన్ని ఏర్పాటు చేశామని, నకిలీ విత్తనాలు విక్రయించే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పేర్కొన్నారు.రైతులు విత్తనాలు కొనుగోలు చేసే విషయంలో తగిన జాగ్ర త్తలు తీసుకోవాలని, విడిగా ఉన్న సంచులోని విత్తనాలను కొనుగోళ్లు చేయవద్దని. ఆయా కంపెనీ లేబుల్ కలిగిన ప్యాకె ట్లను కొనుగోలు చేయాల న్నారు. రైతులు విత్తనాలు కొనుగోళ్లు చేసిన డీలర్ నుండి రసీదును తప్పనిసరిగా తీసుకో వాలని, వ్యవసాయ శాఖ ద్వారా గుర్థింపు పొందిన డీలర్ల దగ్గర మాత్రమే కొనుగోలు చేయాలన్నారు. విత్తనాల ఖాళీ ప్యాకెట్లను, బిల్లులను పంట కాలం పూర్తయే వరకు భద్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ సూచించారు.

ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి విజయ చంద్ర, ములుగు ఏ డి శ్రీపాల్, ఏ ఓ సంతోష్, తదితరులు ఉన్నారు.



## మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్

ప్రజాగొంతుక,చౌడాపూర్ :

చౌడాపూర్ మండల కేంద్రంలో మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ జరుగుతున్న సందర్భంగా చౌడపూర్ మండల నాయకులు క్రీడాకారులకు క్రికెట్ జట్లకు అభినందించి పలువురు మాట్లాడుతూ..వేసవి సెలవుల సందర్భంగా విద్యార్థులకు,యువకులకు ఉపయోగపడే క్రీడలను ఏర్పాటు చేయడం పట్ల ఆర్గనైజర్స్ లకు నిర్వాహకులను అభినందించారు.క్రీడాకారులు తమ నైపుణ్యతను చాటుకునే విధంగా క్రీడలపై దృష్టి పెట్టాలని తెలిపారు.అలాగే క్రీడల ద్వారా శరీర ధృడత్వంతో పాటుగా సంపూర్ణ ఆరోగ్యం అని సూచించారు.క్రీడలతో మానసిక ఒత్తిడికి గురికాకుండా ఉల్లాసంగా ఉంటారన్నారు.పిల్లల్లో క్రీడ అనేది చాలా ప్రాముఖ్యత కలిగిన విషయమని,ఎందుకంటే పిల్లలు ఆటలు ఆడడం వలన శారీరకంగానూ మానసికంగానూ ఎదుగుదలకు అవకాశం ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో రాజా గోవర్ధన్ రెడ్డి, నాగరాజు,ఎల్పటి అశోక్ కుమార్,నరసింహ నాయక్,వెంకటయ్య గౌడ్,ఆర్గనైజర్స్ : నవీన్,నరేష్,ముబిన్,రాము,వినయ్,మణికంఠ,బాలరాజ్, గోపాల్,ప్రభాకర్,భరత్,క్రీడాకారులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## విత్తనాలు అధిక ధరలకు అమ్మకూడదు

### ఫర్టిలైజర్స్ సీడ్స్ షాపులను తనిఖీ చేసిన అధికారులు

ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట మే 31

హనుమకొండ జిల్లా శాయంపేట మండలం ప్రగతి సింగారం పెద్దకోడెపాక గ్రామాలలోని ఫర్టిలైజర్ సీడ్స్ షాపులను ట్రాన్స్ ఫోర్స్ టీం తనిఖీ చేశారు ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ విత్తనాలు అధిక ధరలకు అమ్మకూడదని కల్తీ విత్తనాలు అమ్మ రాదని కృత్రిమ కొరత సృష్టించకూడదని షాపు యజమానులకు సూచించారు మరియు ప్రతి షాపులో బిల్లు బుక్కులను లైసెన్సులను పరిశీలించి తగు సూచనలు ఇచ్చారు ఇందులో వ్యవసాయ అధికారి గంగా జమున తాసిల్దార్ సుభాషిని వీరితో పాటు పోలీసులు సాగర్ నరేష్ పాల్గొన్నారు



## ప్రజలకు అందించిన సేవలు ప్రశంసనీయం :: ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి.

### జిల్లా పరిషత్ డిప్యూటి సి ఈ ఓ పదవి విరమణ కార్య క్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్.



ప్రజా గొంతుక న్యూస్ /ములుగు జిల్లా/ ప్రతినిధి: కె అనిల్ కుమార్

ములుగు మే 31: 36 సంవ త్సరాలుగా ప్రజలకు క్షేత్రస్థా యిలో అందించిన సేవలు ప్రశంసనీయమని పదవి విరమణ పొందుతున్న జిల్లా పరిషత్ డిప్యూటి సి ఈ ఓ రమాదేవిని ఉద్దేశించి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.శుక్రవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారుల సంఘం నిర్వహించిన మాచర్ల రమాదేవి, ఉప ముఖ్య నిర్వహణాధికారి, జిల్లా పరిషత్ పదవీ విరమణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఐటీడీఏ ప్రాజెక్టు ఆఫీసర్ చిత్రా మిశ్రా, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ లతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, ప్రజలకు సేవ చేసేందుకు మనమంతా ఉద్యోగాలలో చేరామని, ప్రభుత్వ ఉద్యో గంలో చిన్న, పెద్ద అంటూ తేడా ఏమీ ఉండదని, ప్రతి ఒక్కరం ప్రభుత్వం కేటాయించిన బాధ్యతలను పూర్తిస్థాయిలో చిత్తశుద్ధితో నిర్వహించాలని అన్నారు. వరదల సమయంలో అద్భుతమైన సేవలు అందించారని, ముంపు ప్రాంతాలలో అనేక మంది ప్రజలకు రోగాలు రాకుండా నియంత్రించారని, వారు చేసిన కృషికి ప్రత్యేకం అన్నారు. ఉద్యోగ జీవితంలో అనేక ఒత్తిడులను తట్టుకొని అనేక ప్రభుత్వ కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేశారని అన్నారు. తన విధులను సమర్థవంతంగా నిర్వహిస్తూ, ఎదురయ్యే సమస్యలను చిరునవ్వుతో ఎదుర్కొన్నారని తద్వారా మంచి ఫలితాలను రాబట్ట గలిగారని అన్నారు. పదవి విరమణ పొందిన తరువాత మంచి ఆరోగ్యంతో జీవితంలో ఏర్పర్చుకున్న లక్ష్యాలను సాధించాలని, నేటితో పదవీ కాలం పూర్తిచేసుకొని పదవి విరమణ పొందుతున్న రమా దేవి కుటుంబ సభ్యులతో ప్రశాంతంగా జీవనం గడపాలని, సుఖ సంతోషాలతో ఉండాలని కలెక్టర్ కోరుకు న్నారు. అదేవిధంగా తమ అనుభవాన్ని వినియోగిస్తూ అవసరమైనప్పుడు సలహాలు, సూచనలు అందజేయాలని కలెక్టర్ తెలిపారు.అనంతరం పదవి విరమణ పోందుతున్న రమాదేవిని జిల్లా కలెక్టర్ , ఐటిడిఎ పి. ఓ, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఘనంగా సన్మా నించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ శ్రీనివాస్ కుమార్, ములుగు ఎంపిడిఓ రామకృష్ణ, కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు

## తాగునీటి సమస్య.. పట్టించుకోని అధికారులు

### తాగునీటి సమస్యను తీర్చాలంటూ గ్రామస్తులు ఆవేదన



ప్రజాగొంతుక, చౌడాపూర్:

వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్ర పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో తాగునీటి సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కొత్తపల్లి గ్రామంలో 5 నెలల నుంచి మంచినీటి సమస్యని పరిష్కరించాలని ప్రజా ప్రతినిధుల దృష్టికి గ్రామ పంచాయతీ అధికారులకు గ్రామ కార్యదర్శి రంజిత్ కుమార్ కు దృష్టికి గ్రామస్తులు ఎన్నిసార్లు తీసుకెళ్లిన చూసి చూడనట్లు వదిలేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అలాగే మాగ్రామానికి వచ్చే మిషన్ భగీరథ మంచినీటి సరఫరా పైప్ లైన్ లింగన్న పల్లి గ్రామ శివారులో పగిలిపోయి ఉండటంతో అధికారుల దృష్టికి ఎన్నిసార్లు తీసుకెళ్లిన పట్టించుకోవడంలేదని దయచేసి మా గ్రామానికి మంచి నీళ్ల వచ్చేలా చర్యలు తీసుకోవాలని అధికారులను వేడుకుంటున్నాం.అలాగే మంచి నీళ్ల కోసం పొలాలలో దూరంగా ఉన్న బోరు బావుల దగ్గర నుంచి దినసరి కూలీ పనులు వదులుకొని పొలం పనులు వదులుకొని మంచినీళ్ల కోసం రోజంతా తిరుగుతున్నామని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# పొరపాట్లు లేకుండా కౌంటింగ్ ప్రక్రియ పూర్తి చేయాలి

**ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి.**
**లెక్కింపుకు 22 రౌండ్స్ , 22 టేబుల్స్ ఏర్పాటు.**

ప్రజాగొంతుక న్యూస్ /ములుగు జిల్లా/ ప్రతినిధి: కె అనిల్ కుమార్.

ములుగు మే 31 : జూన్ 4వ తేదీన మహబూబాబాద్ లో జరగనున్న పార్లమెంటు ఓట్ల లెక్కింపు లో ఎలాంటి పొర పాట్లు లేకుండా, కౌంటింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా ఎన్నికల అధికారిని, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు రిటర్నింగ్ అధికారి ఐటిడిఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ చిత్రా మిశ్రా తో కలిసి కౌంటింగ్ సూపర్వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లు, కౌంటింగ్ ప్రక్రియ నిర్వహణ పై అవగా హన కార్యక్రమాన్ని నిర్వ హించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 4వ తేదీన జరగనున్న పార్లమెంటు ఓట్ల లెక్కింపు ప్రక్రియలో సిబ్బంది ఎలాంటి పొరపాట్లు జరగ కుండా ప్రశాంతమైన వాతావ రణంలో కౌంటింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని, తొందరపడి పొరపాట్లు చేయరాదని సూచించారు. విధులు కేటాయించిన సిబ్బంది 4వ తేదీన సమయ పాలన పాటిస్తూ కౌంటింగ్ కేంద్రానికి చేరుకోవాలని , సిబ్బందికి సంబంధించిన సిట్టింగ్ అరెజ్మెంట్స్ కూడా పూర్తి చేయడం జరిగిందని పేర్కొ న్నారు. రిజర్వ్ సిబ్బంది అందు బాటులో ఉండే విధంగా చూసుకోవాలని, సిలింగ్ సిబ్బంది ప్రత్యేకంగా ఉండాలని అన్నారు.

ఈ శిక్షణ కార్యక్రమంలో సిబ్బందికి అదనపు రిటర్నింగ్ అధికారి ఐటిడిఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ చిత్రా మిశ్రా, పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్, కంట్రోల్ యూనిట్లలోని ఓట్ల కౌంటింగ్, వివిపాట్ స్లిప్పులు, కౌంటింగ్ విధి



విధానాలను వివరించి కౌంటింగ్ సిబ్బంది నిష్పాక్షి కంగా, పారదర్శకంగా వ్యవ హరించాలని తెలియ జేస్తూ పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపు కోసం ఖచ్చితంగా అనుసరించాల్సిన నిబంధనలు గురించి కూలంక షంగా వివరించి సందేహాలను నివృత్తి చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ , అదనపు కలెక్టర్ సి హెచ్ మహేందర్ జి, ములుగు తహసిల్దార్లు విజయభాస్కర్, రవీందర్, ఎలెక్షన్ సెల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఇకపై కిట్‌లు కేంద్రం సాయంతోనే..

**'కేసీఆర్ కిట్'ను ఇన్నాళ్లు సొంతంగా నిర్వహించిన రాష్ట్రప్రభుత్వం**
**పీఎంఎంవీవైతో కలిపి అమలు చేసే యోచనలో కాంగ్రెస్ సర్కార్**
**పథకం పేరు మార్పు, కిట్, నగదు సాయంపై చర్చలు**



హైదరాబాద్, మే 31

మాతాశిశు సంరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్న 'కేసీఆర్ కిట్' పథకం రూపురేఖలు మార్చాలని తెలంగాణ వైద్యారోగ్య శాఖ భావిస్తున్నది. ఇప్పటికే 'కేసీఆర్ కిట్' అనే పేరును తొలగించి తాత్కాలికంగా 'మదర్ అండ్ చైల్డ్ హెల్త్' (ఎంసీహెచ్) కిట్ పేరుతో అమలు చేస్తున్నది. భవిష్యత్తులో ఈ పథకాన్ని ఎలా కొనసాగించాలనే అంశంపై మల్లగుల్లాలు పడుతున్నది. ఇటీవల వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ నిర్వహించిన సమీక్షలోనూ ఈ అంశంపై ప్రస్తావన వచ్చినట్టు సమాచారం. ఈ పథకం సొంతంగా నిర్వహించాలా? లేక కేంద్ర ప్రభుత్వ పథకం ప్రధానమంత్రి మాతృ వందన యోజన (పీఎంఎంవీవై)తో కలిపి కొనసాగించాలా? అనే అంశంపై చర్చించినట్టు తెలిసింది. ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, జూన్ 4 తర్వాత దీనిపై తుది నిర్ణయం తీసుకుందామని అధికారులకు మంత్రి సూచించినట్టు సమాచారం.

సొంతంగా 1,300 కోట్లు

మాతాశిశు మరణాలను తగ్గించే లక్ష్యంతో కేసీఆర్ ప్రభుత్వం 2017లో కేసీఆర్ కిట్ పథకాన్ని ప్రవేశపెట్టింది. ఈ పథకం కింద గర్భిణులకు రూ.15 వేల వరకు ఆర్థిక సాయం అందించింది. ఇందులో ఆడపిల్ల పుడితే రూ.13 వేలు, మగ పిల్లాడు పుడితే రూ.12 వేల నగదు అందించింది. దీంతోపాటు తల్లీబిడ్డకు అవసరమయ్యే వస్తువులతో కూడిన రూ.2 వేల విలువైన కిట్‌ను కూడా అందజేసింది. గత సంవత్సరం చివరినాటికి దాదాపు 14 లక్షల మంది ఈ పథకం ద్వారా లబ్ధి పొందారని, దీనికోసం సుమారు 1,300 కోట్లు ఖర్చు చేసిందని వైద్యశాఖ వర్గాలు చెప్తున్నాయి. ఈ పథకంతో ప్రతి గర్భిణి వివరాలు నమోదవడంతో వంద శాతం దవాఖాన ప్రసవాలు సాధ్యమయ్యాయి. ఫలితంగా మాతాశిశు మరణాలు గణనీయంగా తగ్గాయి. ప్రభుత్వ దవాఖానల్లో ప్రసవాలు రికార్డు స్థాయిలో పెరిగాయి.

కేంద్ర పథకంతో కలుపుదామా?

కేంద్ర ప్రభుత్వం పీఎంఎంవీవై పథకం కింద గర్భిణులకు మూడు విడతల్లో రూ.6 వేల ఆర్థిక సాయం అందిస్తున్నది. ఈ నేపథ్యంలో కేసీఆర్ కిట్ పథకాన్ని పీఎంఎంవీవైతో కలిపి అమలుచేయాలని ఆరోగ్యశాఖ భావిస్తున్నది. తద్వారా రాష్ట్ర ప్రభుత్వంపై ఆర్థిక భారం తగ్గుతుందని లెక్కలేస్తున్నా రు. అయితే, కేంద్రం నుంచి నిధులు తీసుకుంటే కచ్చితంగా వారి నియమ నిబంధనలకు అనుగుణంగా పత్రాల్లో, ప్రచారంలో కేంద్రం పేరును, లోగోను వాడాల్సి ఉం టుందని, సంబంధిత కేంద్ర ప్రభుత్వ శాఖ సహకారంతో కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్టు చెప్పాల్సి వస్తుందని అధికారులు స్పష్టంచేస్తున్నారు. కిట్ పేరును సొంతంగా పెట్టుకోవడంపై కూడా కేంద్రం అభ్యంతరాలు వ్యక్తం చేసే అవకాశం ఉన్నదని అంటున్నారు. ఇంత చేసినా కేంద్రం ఎప్పటికప్పుడు వెంటనే నిధులు విడుదల చేయదని, మూడు నెలలకు ఒకసారి కేటాయింపులు ఉంటాయని చెప్తున్నారు. తల్లీ బిడ్డకు అవసరమయ్యే వస్తువులతో అందించే రూ.2 వేల విలువైన కిట్‌ను కొనసాగించే అంశంపై కూడా చర్చలు జరుగుతున్నాయి. దీంతో కేంద్రంతో కలిసి వెళ్తే కలిగే లాభనష్టాలపై నివేదిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించినట్టు తెలుస్తున్నది.

# 7, 8 తేదీల్లో హైదరాబాద్‌లో ప్రపంచ వరి సదస్సు..

**విదేశీ శాస్త్రవేత్తల రాక: మంత్రి తుమ్మల**



హైదరాబాద్, మే 31

ఈ నెల 7, 8 తేదీల్లో హైదరాబాద్‌లోని తాజ్ కృష్ణ హోటల్‌లో ప్రపంచ వరి సదస్సును నిర్వహిస్తున్నట్లు వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఇందుకు సంబంధించిన వివరాలను మంత్రికి అంతర్జాతీయ పంటల సంస్థ(కాలిఫోర్నియా, అమెరికా) డైరెక్టర్ మెర్సిడెజ్ జోన్స్‌తో పాటు స్థానిక నిర్వహకులు ప్రొఫెసర్ అల్దాస్ జానయ్యలు శుక్రవారం వివరించారు. ఈ సందర్భంగా తుమ్మల మాట్లాడుతూ.. ఈ సదస్సుకు దాదాపు 150 మంది విదేశీ వరి ధాన్యం ఎగుమతిదారులు, దిగుమతిదారులతో పాటు అంతర్జాతీయ వరి పరిశోధన సంస్థ(ఫిలిప్పీన్స్) నుండి ప్రముఖ వరి శాస్త్రవేత్తలు రానున్నారని తెలిపారు. అలాగే ఇతర రాష్ట్రాల నుండి 150 మంది వరి ఎగుమతిదారులు, వరి విత్తన కంపెనీల ప్రతినిధులు, వ్యవసాయ శాస్త్రవేత్తలు వస్తారని, రాష్ట్రంలోని 30 మంది అభ్యుదయ రైతులు, 30 మంది రైస్ మిల్లర్లు కూడా పాల్గొంటారని తెలిపారు. దేశీయ వరి ఎగుమతిదారులు, విదేశీ దిగుమతి దారులతో నేరుగా సంప్రదింపులు చేసుకునే అవకాశం ఉంటుందని, శాస్త్రవేత్తల ద్వారా విత్తనోత్పత్తిలో అందుబాటులో ఉన్న అధునాతన పరిజ్ఞానాన్ని తెలుసుకునే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. కాగా, విత్తనాల సరఫరాపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శుక్రవారం ఆరాతీశారు. సెక్రటేరియట్ నుంచి ఆదిలాబాద్, రంగారెడ్డి జిల్లాల కలెక్టర్లతో ఫోన్‌లో మాట్లాడారు. అనంతరం అధికారులతో సమీక్ష నిర్వహించారు.

# చిహ్నం జోలికి వెళ్లకపోతేనే బెటర్..

**కళలకు ప్రాంతీయ భేదాలు, హద్దులు గీయడం తగదు: సీపీఐ నారాయణ**



హైదరాబాద్, మే 31

తెలంగాణ రాష్ట్ర చిహ్నం మార్చకపోవడమే మంచిదని సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కే నారాయణ అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం రాజముద్ర జోలికి వెళ్లకుండా.. రాష్ట్ర అభివృద్ధిపై దృష్టిపెట్టాలని సూచించారు. రాజకీయ విభేదాలు ఉండొచ్చు కానీ కక్షలు ఉండకూడదని సూచించారు. కేసీఆర్ చేసిన ప్రతిదాన్ని రివర్స్ చేస్తే రేవంత్‌రెడ్డి ఆయన నెత్తిన ఆయనే చెత్త వేసుకున్నట్టు అవుతుందని పేర్కొన్నారు.

%హైదరాబాద్‌లో శుక్రవారం నారాయణ మాట్లాడుతూ.. జయ జయహే తెలంగాణను రాష్ట్ర గీతంగా రూపొందించడం అభినందనీయమని పేర్కొన్నారు. రాష్ట్ర గీతం కంపోజ్ చేయానికి కీరవాణిని మ్యూజిక్ డైరెక్టర్‌గా పెడితే తప్పేంటని ప్రశ్నించారు. కళలకు ప్రాంతీయ భేదాలు ఉండవని, హద్దులు గీయడం సరికాదని చెప్పారు. తెలంగాణలో సీఎం రేవంత్‌రెడ్డి కూడా వైఎస్ జగన్‌ను ఫాలో అవుతున్నారని పేర్కొన్నారు.



# స్పైడర్ ఫుడ్ కోర్ట్ ప్రారంభించిన ఎమ్మెల్యే పల్లా

**ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:**

మండలంలోని పెంబర్తి లో హైదరాబాద్ హైవే పై స్పైడర్ ఫుడ్ కోర్ట్ ను జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వరెడ్డి శుక్రవారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జనగామ హైదరాబాద్ హైవే పై వాహనదారులకు మంచి నాణ్యత తో కూడిన ఆహారం అందించాలని కోరారు. అలాగే ఫుడ్ కోర్ట్ సిబ్బందికి,యాజ్యమానానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో జనగామ మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మెన్ బాల్దె సిద్ధిలింగం,జనగామ మునిసిపల్ ఛైర్పర్సన్ పోకల జమున,కో ఆప్షన్ సభ్యులు మసి ఉర్ రెహమాన్, బారాస జనగామ పట్టణ అధ్యక్షులు తాళ్ల సురేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు మామిడి తోట దగ్ధం...






ప్రజా గొంతుక ఓదెల :

ఓదెల మండలంలోని ఓదెల గ్రామానికి చెందిన అల్లం సతీష్ అనే రైతు శుక్రవారం ప్రమాదవశాత్తు రెండు ఎకరాల మామిడి తోటకు గాడుపు దుమారంతో మంటలు చెలరేగి 60 చెట్ల వరకు దగ్ధం అయ్యాయి అని లబోదిబోమంటూ ఆవేదన వ్యక్తం చేస్తూ ఆస్తి నష్టం దాదాపు 6 లక్షల వరకు జరిగిందని తెలియజేశారు ఫైర్ ఇంజన్ కు ఫోన్ చేయగా సకాలంలో వచ్చి ఫైర్ ఇంజన్ మంటలను ఆర్పడం జరిగినది అని తెలిపారు తనకు జరిగిన నష్టానికి ప్రభుత్వం తనకు ఆర్థికంగా సహాయం అందించాలని బాధితుడు కోరారు.

# 'గొర్రెల పంపిణీ'లో.. రూ.700 కోట్ల గోల్‌మాల్!

**టీఎస్ఎల్‌డీఏ సీఈవో రాంచందర్, మాజీ మంత్రి తలసాని ఓఎస్డీ కల్యాణ్ అరెస్ట్**
**అజ్ఞాతంలో ప్రధాన నిందితుడు మొహిదొద్దీన్.. కేసులో ఇప్పటికే 10 మంది అరెస్ట్**
**పట్టుబడ్డ వారిలో నలుగురు ప్రభుత్వ ఉద్యోగులు.. రాజకీయ ప్రమేయంపైనా దర్యాప్తు?**
**రాంచందర్ హయాంలోనే పెరిగిన గొర్రెల యూనిట్ ధర.. పాత ధర రూ.1.25 లక్షలు, కొత్త ధర రూ. 1.75 లక్షలు**
**ఒక్కో యూనిట్‌కు రూ. 20 వేలు అధికారులకు కమీషన్.. లబ్ధిదారుల వద్ద టోకెన్లు.. కాగితాలపై గొర్రెల కొనుగోళ్లు**

హైదరాబాద్, మే 31



గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన గొర్రెల పంపిణీ పథకంలో అంతులేని అవినీతి చోటుచేసుకుంది. ఈ పథకం బిల్లు చెల్లింపుల్లో ఏకంగా రూ.700 కోట్ల అక్రమాలు జరిగినట్లు ఏసీబీ దర్యాప్తులో తేలింది. కొనని గొర్రెలు కొన్నట్లు, లబ్ధిదారులకు ఇవ్వకుండానే ఇచ్చినట్లు.. కేవలం కాగితాలపైనే లావాదేవీలు నడిపించి పథకాన్ని అక్రమాలకు నిలయంగా మార్చేశారు. ముందుగా రూ.2.10 కోట్ల గోల్‌మాల్ జరిగినట్లు కేసు నమోదు కాగా.. ఏసీబీ దర్యాప్తులో ఇప్పటివరకు లభించిన ఆధారాల మేరకు సుమారు రూ.700 కోట్ల అక్రమాలు జరిగినట్లు గుర్తించారు. మరోవైపు ఈ పథకంలో బిల్లుల చెల్లింపు అక్రమాల కేసు దర్యాప్తులో కీలక పరిణామం చోటుచేసుకుంది. తెలంగాణ స్టేట్ లైవ్‌స్టాక్ డెవల్‌పమెంట్ ఏజెన్సీ (టీఎసఎల్‌డీఏ) సీఈవో సబావత్ రాంచందర్ నాయక్‌ను, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ వద్ద ఓఎస్డీగా పనిచేసిన కల్యాణ్‌కుమార్‌ను ఏసీబీ అధికారులు శుక్రవారం అరెస్టు చేశారు.

రాంచందర్ గతంలో తెలంగాణ రాష్ట్ర గొర్రెల, మేకల పెంపకందారుల సహకార సంస్థ (టీఎసఎసజీడీసీఎఫ్) ఎండీగా కూడా పనిచేశారు. కాగా, రూ.2.10 కోట్ల గోల్‌మాల్ కేసులో ఏసీబీ ఇప్పటికే 10 మంది నిందితుల్ని అరెస్ట్ చేయగా.. అందులో నలుగురు ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నారు. తాజా అరెస్టులతో గొర్రెల స్కాంలో అరెస్టయిన వారి సంఖ్య 12కు చేరింది. కల్యాణ్, రాంచందర్ తమ అధికారం, రాజకీయ అండదండలను అడ్డుపెట్టుకొని గొర్రెల కొనుగోలు, నిధుల చెల్లింపులో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించినట్లు ఏసీబీ గుర్తించింది. ఉద్దేశపూర్వకంగానే ఈ పథకంలో ప్రైవేటు వ్యక్తుల్ని భాగస్వాములను చేసి ప్రభుత్వ నిధులను పక్కదారి పట్టించినట్లు ఏసీబీ ఆధారాలు సేకరించింది. ప్రైవేటు వ్యక్తులతో కలిసి నిధులు పక్కదారి పట్టించాలని జిల్లా స్థాయిలో పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్లతోపాటు, ఇతర అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు దర్యాప్తులో తేలింది. ఈ కేసులో ఇప్పటికే పట్టుబడ్డ వారు ఇచ్చిన సమాచారం, దర్యాప్తులో సేకరించిన ఆధారాల మేరకు కల్యాణ్, రాంచందర్‌ను అరెస్ట్ చేసిన ఏసీబీ అధికారులు కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు.




ఆసీస్, ఇంగ్లండ్‌పైనే అందరి కళ్లు

# వరల్డ్ కప్‌పై కన్నేశారు!

- మూడో ట్రోఫీ కోసం డిఫెండింగ్ చాంప్ ఇంగ్లండ్
- వన్డే వరల్డ్‌కప్ గెలిచిన జోష్‌లో ఆస్ట్రేలియా
- టైటిల్ ఫేవరెట్లుగా బరిలోకి దిగుతున్న ఇరుజట్లు
- రేపటి నుంచి టీ20 వరల్డ్ కప్

మరో రెండు రోజుల్లో ధనాధన్ టీ20 వరల్డ్‌కప్ సమరం మొదలు కానుంది. వెస్టిండీస్, అమెరికా దేశాలు సంయుక్తంగా ఆతిథ్యమిస్తున్న ఐసీసీ పొట్టి ప్రపంచకప్ భారత కాలమానం ప్రకారం జూన్ 2 నుంచి ప్రారంభం కానుంది. అయితే ఈసారి మొత్తం 20 జట్లు వరల్డ్‌కప్ ట్రోఫీ కోసం పోటీ పడుతున్నాయి. అయితే ప్రస్తుతం ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్‌లో నెం.1 స్థానంలో ఉన్న టీమిండియా హాట్ ఫేవరెట్‌గా బరి లోకి దిగుతోంది. భారత జట్టుతో పాటు డిఫెండింగ్ చాంపియన్ ఇంగ్లండ్, 2023 వన్డే వరల్డ్‌కప్ విజేత ఆస్ట్రేలియా జట్లు కూడా ప్రపంచకప్ ట్రోఫీ రేసులో ముందు వరుసలో ఉన్నాయి. గ్రూప్‌బిలో ఉన్న ఈ రెండు జట్లు విశ్వకిరీటమే లక్ష్యంగా పెట్టుకు న్నాయి. దాంతో ఈ గ్రూప్‌లో ఉన్న ఇతర పసికూనలు నమీబి యా, ఒమన్, స్కాట్లాండ్‌లకు కష్టాలు తప్పవని పిస్తున్నాయి. డి ఫెండింగ్ చాంపియ న్ ఇంగ్లండ్ మూ డో ట్రోఫీ కోసం బరిలోకి దిగుతుంటే.. 2021 విజేత కంగారూ జట్టు రెండో టైటిల్ వేటలో మైదానంలో అడుగుపె ట్టనుంది.

### ఆ రెండు జట్లు...

కొద్ది కాలంగా అంతర్జాతీయ క్రికెట్‌లో తమదైన ముద్ర వేసుకున్న ఇంగ్లండ్ ఇప్పుడు 2024 టీ20 వరల్డ్‌కప్‌లో డిఫెండింగ్ చాంపియన్ హోదాలో రంగంలోకి దిగుతుంది. తొలిసారి 2010లో విశ్వవిజే తగా అవతరించిన ఇంగ్లిష్ జట్టు 12 ఏళ్ల తర్వాత 2022లో రెండో ప్రపంచకప్ ట్రోఫీని కైవసం చేసుకుం ది. ఇప్పుడు మూడో ఐసీసీ టైటిల్ కోసం ఆతృతగా ఉంది. ప్రపంచ అగ్రశ్రేణి ఆటగాళ్లతో బ్యాటింగ్, బౌలింగ్ అన్ని విభాగాల్లో ఇంగ్లండ్ జట్టు చాలా పటిష్టంగా ఉంది. ప్రపంచ కప్‌లో ఇంగ్లిష్ జట్టుకు జోస్ బట్లర్ సారథ్యం వహిస్తున్నాడు. కెప్టెన్ బట్లర్‌తో పాటు జానీ బెయిర్ స్టో, విల్ జాక్స్, హ్యారీ బ్రూక్, బెన్ డక్కెట్ వంటి విధ్వంసకర బ్యాటర్లు ఈ జట్టుకు సొంతం. అలాగే బౌలింగ్‌లోనూ సామ్ కర్రన్, జొఫ్రా ఆర్చర్, లివింగ్‌స్టోన్, రీస్ టాప్లీలతో పాటు స్పిన్ ఆల్‌రౌండర్లు మోయిన్ అలీ, ఆదిల్ రషీద్‌లతో ఈ విభాగం కూడా చాలా స్ట్రాంగ్‌గా ఉంది. ఎలాంటి జట్టునైన ఎదుర్కొనే సత్తా ప్రస్తుత ఇంగ్లండ్ టీమ్‌కు ఉందనడంలో సందేహంలేదు.

## మరో కప్పుపై ఆస్ట్రేలియా కన్ను

ఐసీసీ వన్డే వరల్డ్‌కప్ ఈవెంట్‌లలో అత్యధిక సార్లు విశ్వవిజేతగా నిలిచిన ఆస్ట్రేలియాకు టీ20ల్లో పెద్దగా రికార్డులేమిలేవు. 2007 నుంచి 2022 వరకు 8 సార్లు వరల్డ్‌కప్ పోటీలు జరగగా అందులో కంగారు జట్టు 2021లో తొలిసారి విజేతగా నిలిచింది. అయితే గత కొంతకాలంగా ఆసీస్ జట్టు నిలకడైన ఆటతో ఆకట్టుకోం టుంది. విధ్వంసకర హి ట్టర్లు.. నిప్పులు చెరిగే పేసర్లతో ప్రస్తుతం ఈ జట్టు అత్యంత ప్రమాదకరంగా మారింది. గతేడాది జరిగిన వన్డే ప్రపంచకప్ ట్రోఫీని గెలవ డంతో పాటు ఐసీసీ వరల్డ్ టెస్ట్ చాంపియన్‌షిప్‌ను కూడా కంగారూ జట్టు సొంతం చేసుకుంది. ఇప్పుడు అదే జోష్‌తో టీ20 ప్రపంచకప్ ట్రోఫీని కూడా గెలుచుకోవాలనే పట్టుద లతో ఉంది. మిచెల్ మార్ష్ సార థ్యంలోని ఆస్ట్రేలియా ప్రస్తుతం అన్ని విభాగాల్లో దూకుడుగా ఉంది. బ్యాటింగ్‌లో కెప్టెన్ మార్ష్‌తో పాటు ఐపీఎల్ సంచ లనలు సృష్టించిన ట్రావిస్ హెడ్ , డేవిడ్ వార్నర్, జాక్ ఫ్రాసర్ మాక్‌గర్క్, కామెరూన్ గ్రీన్, జోష్ ఇంగ్లిస్, మాట్ షార్ట్, మా థ్యూ వేడ్‌లతో కూడిన బ్యాటింగ్ దళం.. ఎలాంటి బౌలింగ్ విభా గాన్నైనా ఈజీగా దంచేయాగ లదు. అలాగే బౌలింగ్‌లోనూ మిచెల్ స్టార్క్, వన్డే, టెస్టు సారథి పాట్ కమిన్స్, జోష్ హాజిల్ వుడ్, మార్క్ స్టోయినీస్, నాథన్ ఎల్లిస్‌లతో విధ్వంసర పేసర్లు ఆసీస్ జట్టులో ఉండటం ఆసీస్‌కు అదనపు బలం. ఓవరాల్‌గా ఆసీస్ జట్టు రెండో టీ20 వరల్డ్‌కప్ ట్రోఫీయే లక్ష్యంగా మైదానంలో అడుగు పెట్టనుంది.






## కొత్త జెర్సీలో టీమ్ ఇండియా

టీ 20 ప్రపంచకప్ సంబరాలు మొద లయ్యాయి. ప్రతి దేశం ఆటగాళ్లు కొత్త జెర్సీలతో ముస్తాబవుతు న్నారు. అలాగే మన టీమ్ ఇండియా కూడా కొత్త జెర్సీలతో మెరిసింది. వీటిని ప్రముఖ స్పోర్ట్స్ వేర్ బ్రాండ్, టీమిండియా కిట్ స్పాన్సర్ అడిదాస్.. గతంలోనే అధికారికంగా రిలీజ్ చేసింది. కాకపోతే ఇప్పుడు ఆటగాళ్లు ధరించిన తర్వాత.. ఇందుకు సంబంధించిన వీడియోను బీసీసీఐ టీవీ సోషల్ మీడియా వేదికగా పంచుకుంది. జూన్ 2 న టీ 20 ప్రపంచకప్ లో టీమ్ ఇండియా మొదటి మ్యాచ్ ఆడనుంది. కొత్త జెర్సీలతో టీ 20 ప్రపంచకప్ టీమ్ లో చాలామంది జట్టు సభ్యులు అరుపులు, కేకలతో అదరగొ ట్టారు. కొందరు మాత్రం కూల్ గా కనిపించారు. కొందరు మాత్రం హీరో రేంజ్ లో స్టిల్స్ ఇచ్చి ఊరుకున్నారు. అయితే జెర్సీలను కాలర్ లెస్ గా డిజైన్ చేశారు. మొత్తానికి టీమ్ ఇండియా జెర్సీ షర్ట్ సంప్రదాయ బ్లూ కలర్ ఉంది. దానికి ఆపోజిట్ గా ఆరెంజ్ కలర్ ని హ్యాండ్స్ కి వేశారు.ఇంతవరకు కాలర్ జెర్సీలతో కనిపించిన టీమ్ ఇండియా సభ్యులు, ఇప్పుడు కాలర్ లెస్ తో ఒక డిఫరెంట్ లుక్ తో కనిపించారు.

ఐసీసీ పురుషుల టి 20 ప్రపంచ కప్ తొమ్మిదో ఎడిషన్ టెక్సాస్ లోని గ్రాండ్ ప్రైరీ స్టేడియంలో ప్రారంభ మ్యాచ్ లో కెనడాతో సహహోస్ట్ అమెరికాతో తలపడనుంది. 2007లో ప్రారంభ ఎడిషన్‌లో ఛాంపియన్ గా నిలిచిన భారత్, జూన్ 5 న ఐర్లాండ్ తో తమ మొదటి మ్యాచ్ ఆడనుంది. ఐసీసీ పురుషుల టి20 ప్రపంచ కప్ 2024 కోసం అమెరికాలో మొత్తం మూడు, కరేబియన్ లోని ఆరు వేదికలు వినియోగిస్తున్నారు. టి 20 ప్రపంచ కప్ లో మొత్తం 55 మ్యాచ్ లు, 20 జట్లు తొమ్మిది వేదికల్లో ఆడతాయి. జూన్ 29 బార్బడోస్‌లో ఫైనల్‌తో ముగుస్తుంది.

### భారత షెడ్యూల్..

జూన్ 5: భారతదేశం vs ఐర్లాండ్: నసావు కౌంటీ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం, న్యూయార్క్ 8:00 PM (IST)
జూన్ 9: భారత్ vs పాకిస్తాన్: నస్సౌ కౌంటీ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం, న్యూయార్క్ 8:00 PM (IST)
జూన్ 12: భారతదేశం vs USA: నసావు కౌంటీ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం, న్యూయార్క్ 8:00 PM (IST)
జూన్ 15: ఇండియా vs కెనడా: సెంట్రల్ బ్రోవార్డ్ పార్క్ & బ్రోవార్డ్ కౌంటీ స్టేడియం, లాడర్‌హిల్, ఫ్లోరిడా, రాత్రి 8:00 (IST).

## టీ20 వరల్డ్ కప్.. భారత్ షెడ్యూల్ ఇదే

## విండీస్ చేతిలో ఆసీస్ చిత్తు




టీ20 వరల్డ్ కప్‌లో భాగంగా వెస్టిండీస్‌ఆస్ట్రేలియా మధ్య వార్మప్ మ్యాచ్ జరిగింది. పోర్టు ఆఫ్ స్పెయిన్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో వెస్టిండీస్ 35 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో పూరన్, పావెల్, రూథర్‌ఫర్డ్ విశ్వరూపం చూపారు. తొలుత బ్యాటింగ్ చేసిన ఆతిథ్య జట్టు వెస్టిండీస్ నిర్ణీత 20 ఓవర్లలో నాలుగు వికెట్లకు 257 పరుగులు చేసింది. నికోలస్ పూరన్ 25 బంతుల్లో 75 పరుగులు చేశాడు. అయిదు ఫోర్లు, ఎనిమిది సిక్సర్లు బాదాడు.

ఫలితం ఆసీస్ ఆటగాళ్లు కంగారు పడ్డారు. పోర్టు ఆఫ్ స్పెయిన్ వేదికగా విండీస్‌ఆసీస్‌ల మధ్య వార్మప్ మ్యాచ్ జరిగింది. తొలుత టాస్ గెలిచిన ఆస్ట్రేలియా, ఫీల్డింగ్ ఎంచుకుంది. ఓపెనర్లుగా హోప్ జాన్సన్ బరిలోకి దిగారు. దూకుడుగా ఆడే క్రమంలో హోప్ తన వికెట్‌ను చేజార్చుకున్నాడు. ఫస్ట్ డౌన్‌లో వచ్చిన పూరన్, జాన్సన్‌తో జత కలిశాడు. వీరిద్దరు ఆసీస్ బౌలర్లను చీల్చిచెండా డారు. పూరన్ తనదైనశైలిలో చెల రేగిపోయాడు. కేవలం 25 బంతుల్లో 75 పరుగులు చేశాడు. తర్వాత వచ్చిన పావెల్ కూడా అదే దూకుడు కంటిన్యూ చేశాడు. నిర్ణీత 20 ఓవర్లలో నాలుగు వికెట్ల నష్టానికి 257 పరుగులు చేసింది ఆ జట్టు.

భారీ విజయలక్ష్యంతో బరిలోకి దిగన ఆస్ట్రేలియా జట్టుకు ఆదిలోనే ఎదు రుదెబ్బ తగిలింది. 20 ఓవర్లలో ఏడు వికెట్ల నష్టానికి కేవలం 222 మాత్రమే చేసింది. దీంతో ఆసీస్‌పై 35 పరుగుల తేడాతో విండీస్ విజయం సాధించింది.





# సింధూ, ప్రణయ్ ఓటమి

### డబుల్స్ క్వార్టర్స్‌లో గాయత్రి, ట్రేసా జాలీ



సింగపూర్ ఓపెన్ సూపర్ 750 బ్యాడ్మింటన్ టోర్నీలో భారత స్టార్ షట్లర్లు పీవీ సింధు, హెచ్‌ఎస్ ప్రణయ్ రెండో రౌండ్ లోనే ఇంటి బాట పట్టగా.. మహిళల డబుల్స్‌లో భారత స్టార్ జోడీ గాయత్రి గోపీచంద్‌ట్రెసా జాలీలు ప్రపంచ రెండో ర్యాంకర్ జోడీపై సంచనల విజయం సాధించారు. గురువారం జరిగిన మహిళల డబుల్స్ రెండో రౌండ్ మ్యాచ్‌లో గాయత్రిట్రెసా జోడీ 219, 1421, 2115 తేడాతో వరల్డ్ నెంబర్ 2 ర్యాంక్ బీక్ హా నాలీ సో హీ (దక్షిణ కొరియా) ద్వయాన్ని ఓడించి క్వార్టర్ ఫైనల్స్‌కు దూసుకెళ్లారు. హోరాహోరీగా జరిగిన ఈ పోరులో భారత స్టాడ్ జోడీ తొలి గేమ్‌ను ఏకపక్షంగా గెలుచుకున్నారు. అనంతరం పుంజుకున్న కొరియా జంట ఎదురుదాడికి దిగి రెండో గేమ్‌ను దక్కించుకుంది. దాంతో మూడో గేమ్ ఇరు జంటలకి కీలకంగా మారింది. నిర్ణయాత్మకమైన ఆఖరి గేమ్‌లో దూకుడు పెంచిన గాయత్రి జంట వరుస స్మాష్‌లతో లీ జోడీపై విరుచుకపడింది. చివరి వరకు అదే జోరును కొనసాగించిన భారత షట్లరు ఈ గేమ్‌తో పాటు మ్యాచ్‌ను కూడా సొంతం చేసుకున్నారు.

### మారిన్ చేతిలో మరోసారి..

మహిళల సింగిల్స్‌లో భారత స్టార్.. తెలుగు తేజం పీవీ సింధు రెండో రౌండ్‌లోనే ఇంటి బాట పట్టింది. గురువారం జరిగిన మ్యాచ్‌లో సింధు 2113, 1121, 2022 తేడాతో స్పెయిన్ స్టార్, మూడో సీడ్‌కరోలినా మారిన్ చేతిలో ఓట మిపాలై టోర్నీ నుంచి నిష్క్రమించింది. గత వారం జరిగిన మలేషియా మాస్టర్స్‌లో రన్నరప్‌గా నిలిచిన ఫామ్‌ను ప్రదర్శించిన సింధు సింగపూర్ ఓపెన్‌లో పూర్తిగా తేలిపోయింది. చిరకాల ప్రత్యర్థి మారిన్ చేతిలో మరో ఓటమి ఎదుర్కొంది. తొలి గేమ్‌ను ఈజీగా గెలుచు కున్న భారత స్టార్.. తర్వాత వరుసగా రెండు గేమ్‌లను ప్రత్యర్థికి సమర్పించుకుంది. పురుషుల సింగిల్స్‌లో మరో భారత స్టార్ ఆటగాడు హెచ్‌ఎస్ ప్రణయ్‌కు చుక్కేదు రైంది. గురువారం రెండో రౌండ్ మ్యాచ్‌లో 8వ సీడ్ ప్రణయ్ 1321, 2114, 1521 తేడాతో జపాన్ స్టార్ కెంటా నిషిమోటో చేతిలో ఓడి టోర్నీ నుంచి వైదొలిగాడు. దాంతో సింగపూర్ ఓపెన్‌లో భారత పోరాటం ముగిసింది.